


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**రఘుపతి జీవితం ఎందరికో ప్రేరణ**
- జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి
2

**17 నుంచి తిరిగి ఐపీఎల్**
15

# జీవో 3పై అధ్యయనం

- పునరుద్ధరణ.. లేదంటే తత్సమాన లబ్ధి
- గిరిజనులకు ఉద్యోగ కల్పనకు కట్టుబడే ఉన్నా
- సర్కారీ కొలువుల్లో న్యాయానికి పాతికేళ్ల కిందటే జీవో
- న్యాయ సమీక్షలో రద్దయిన జీవో 3 పునరుద్ధరణకు చర్యలు
- సుప్రీం ఆదేశాలు, మార్గదర్శకాలకు లోబడే న్యాయం చేస్తాం
- ట్రైబల్ వెల్ఫేర్ సమీక్షలో సీఎం చంద్రబాబునాయుడు వెల్లడి

2




# ఉగ్రవాదులను చావుదెబ్బ తీశాం



- మన బలగాల శక్తి, సామర్థ్యాలకు సెల్యూట్
- ఏ రూపంలో ఉన్నా ఉగ్రవాదాన్ని తుదముట్టిస్తాం
- ప్రోత్సహించేవారినీ వదలం
- అణు బెదిరింపులకు లొంగేది లేదు
- మన సైన్యం దెబ్బకు పాక్ బెంబేలు
- కాల్పుల విరమణ కోసం కాళ్లబేరానికి
- భారత్ షరతుల మేరకే చర్చలు
- జాతినుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం

4

## మాటలు కావవి తూటాలే!

- ప్రధాని ప్రసంగం పాక్ ఉగ్రమూకకు హెచ్చరిక
- భారత్‌కు కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మోదీజీ
- ప్రధాని ప్రసంగాన్ని సమర్థిస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్

2



## అంగరంగ వైభవంగా.. తారక్.. వైవీఎస్‌ల కొత్త చిత్రం

నందమూరి తారక రామారావు ముని మనుమడు తారక రామారావు తెలుగు సినీ పరిశ్రమకు అరంగేట్రం చేశారు. నందమూరి హరికృష్ణ మనుమడు, నందమూరి జానకిరామ్ కుమారుడు తారక్ హీరోగా దర్శకుడు వైవీఎస్ చౌదరి తెరకెక్కిస్తోన్న చిత్రం సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి క్లాప్‌నివ్వగా.. దివంగత ఎన్టీఆర్ కుమార్తెలు, కుమారులు, బంధువులు పెద్దఎత్తున హాజరయ్యారు. నందమూరి తారక రామారావు గొప్ప విజయాలు అందుకుని నందమూరి వంశం పేరు నిలపాలని సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దంపతులు ట్వీట్ చేసి ఆశీర్వదించారు.



## టెస్ట్‌లకు గుడ్ బై

15

## రిటైర్‌మెంట్ ప్రకటించిన కోహ్లి

## భారత క్రికెట్ చరిత్రలో అద్భుత అధ్యాయం ముగిసింది

- టెస్ట్ క్రికెట్‌కు కోహ్లీ రిటైర్మెంట్‌పై చంద్రబాబు వ్యాఖ్య

2

## లక్షలాదిమందికి స్ఫూర్తి కోహ్లి

2

- అద్భుతమైన ఆటతో క్రికెట్ ప్రమాణాలు పెంచాడు
- టెస్ట్‌లకు వీడ్కోలుపై మంత్రి లోకేష్ స్పందన



## మంత్రి లోకేష్ చొరవ.. గెస్ట్ లెక్చరర్లకు జీతాలు పెంపు

- జీవో విడుదల చేసిన ప్రభుత్వం

3

## ప్రజా నాయకుడు పల్లా

జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకుల అభినందనలు
పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు

3



## మీ అభిమానానికి కృతజ్ఞతలు: పల్లా

5

## నెలాఖరుకు కాలువల పనులు పూర్తి

- అవసరమైన చోట్ల 7రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు
- అన్ని అత్యవసర పనులూ నాణ్యతతో చేయాలి
- ఇరిగేషన్ అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నిమ్మల

3

## ఇది ప్రజా ప్రభుత్వం

- ప్రజాస్వేచ్ఛకు ఎలాంటి ఇబ్బంది ఉండదు
- గత ప్రభుత్వంలో తప్పు చేసినవారికి శిక్ష తప్పదు
- కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచలేదు, ఇకపైనా పెంచదు
- యాక్సిస్ ఒప్పందంతో పీక్ అవర్స్‌లో రూ.4.60 కే యూనిట్ విద్యుత్
- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి స్పష్టీకరణ

3

## కక్ష సాధింపు చర్యలు లేవు

- తప్పు చేసిన వారిపైనే చట్ట ప్రకారం చర్యలు
- వైసీపీ హయాంలోనే రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం
- సాక్షాత్తూ శాసనసభలోనే నాపై దాడి చేశారు
- మీడియాతో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

4

## ఏపీపీఎస్సీ స్కామ్‌లో గౌతమ్ సవాంగ్ హస్తం

- తాడేపల్లి పెద్దలతో కలిసి అక్రమాలు
- ఏ తప్పూ చేయకపోతే పదవీ విరమణ ఎందుకు చేశారు?
- అస్మదీయ సంస్థకు పేపర్లు దిద్దే కాంట్రాక్టు
- ఆయన వెనుక ఎవరుండి ఈ కథ నడిపించారో తెలియాలి
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

7

# జీవో 3పై అధ్యయనం

- పునరుద్ధరణ.. లేదంటే తత్సమాన లబ్ది
- గిరిజనులకు ఉద్యోగ కల్పనకు కట్టుబడే ఉన్నా
- సర్కారీ కొలువుల్లో న్యాయానికి పాతికేళ్ల కిందటే జీవో
- న్యాయ సమీక్షలో రద్దయిన జీవో 3 పునరుద్ధరణకు చర్యలు
- సుప్రీం ఆదేశాలు, మార్గదర్శకాలకు లోబడే న్యాయం చేస్తాం
- ట్రైబల్ వెల్ఫేర్ సమీక్షలో సీఎం చంద్రబాబునాయుడు వెల్లడి


అమరావతి (చైతన్య రథం): ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వోద్యోగాల్లో నూరుశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వోద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీవో 3 తెచ్చామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020లో రద్దయిన జీవో 3 పునరుద్ధరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష జరిపారు. సమీక్షలో గిరిజన సంక్షేమ శాఖ, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే సమస్య సంక్లిష్టం

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ “1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళా రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000లో జీవోఎంఎస్ నంబర్ 3 తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా... వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్‌ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్దిని కోల్పోయారు” అని సీఎం స్పష్టం చేశారు.

### చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం

జీవో నెంబర్ 3 పునరుద్ధన లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీమేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణామాలపై అధికారులతో సీఎం చర్చించారు.



గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్దిని పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరుశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3 పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో తిరిగి ఈ ఉత్తర్వుల ద్వారా లభించే లబ్దిని గిరిజనులకు తిరిగి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని... ఇందులో భాగంగా న్యాయపరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

### ముఖ్యమంత్రి ముందు మూడు ఆప్షన్లు

జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండవ ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి యొక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, మూడవ ఆప్షన్‌గా సుప్రీంకోర్టు సూచించినట్లు 50 శాతం మించకుండా స్థానిక గిరిజనులకే రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిక్షించడం వంటి అవకాశాలను అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ “గిరిజన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో గిరిజనుల హక్కులకు కట్టుబడి ఉన్నామని... ఎన్నికల సమయంలో చెప్పినట్లు జీ.వో నెంబర్ 3 పునరుద్ధరించడం లేదా... అదేస్థాయిలో గిరిజనులకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ విషయంలో జాతీయస్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతోనూ సంప్రదింపులు జరపాలి” అని సీఎం సూచించారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు... విద్య-వైద్య సదుపాయాలు కల్పిస్తూ, ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. వారికి న్యాయం చేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

---

## రఘుపతి జీవితం ఎందరికో ప్రేరణ

**జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు ఘన నివాళి**

అమరావతి (చైతన్య రథం): కర్ణాటక మాజీ మంత్రి ఎం రఘుపతి 85వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ ‘విద్యార్థి నాయకుడిగా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి ప్రజాక్షేత్రంలో చెరగని ముద్ర వేశారు. పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆదర్శవంతమైన ఆయన జీవితం ఎందరికో ప్రేరణ కలిగిస్తోంది’ అని పేర్కొన్నారు.




## మాటలు కావవి తూటాలే!

- ప్రధాని ప్రసంగం పాక్ ఉగ్రమూకకు హెచ్చరిక
- భారత్‌కు కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మోదీజీ
- ప్రధాని ప్రసంగాన్ని సమర్థిస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్

అమరావతి (చైతన్య రథం): భారత ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో భారతదేశ కొత్త సిద్ధాంతాన్ని రూపొందించారు. మోదీజీ ప్రసంగం పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదులకు కఠినమైన హెచ్చరిక. ప్రపంచానికి భారత బలాన్ని తెలియజేసే స్పష్టమైన సందేశం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. నేడు బుద్ధ పూర్ణిమ. మనం శాంతి మార్గాన్ని అనుసరిస్తాము. కానీ, చరిత్ర మనకు బోధించినట్టుగా శాశ్వత శాంతి బలం ద్వారానే లభిస్తుంది. మనం శాంతిమార్గంలో నడుస్తాము. అలాగని ఉగ్రవాదాన్ని ఉపేక్షించం.

నేడు, భారతదేశం దాని పురాతన ఆధ్యాత్మిక వారసత్వం మరియు అత్యాధునిక సామర్థ్యాలు.. రెడింటిలోనూ ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని కలిగివుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ప్రాయోజిత ఉగ్రవాదానికి ఆజ్యం పోసిన పాక్ మౌలిక సదుపాయాలను నాశనం చేయడానికి భారత్ అభివృద్ధి చేసిన స్వదేశీ డ్రోన్లు, ఆయుధాలను విజయవంతంగా మోహరించాం. మన మేడ్-ఇన్-ఇండియా రక్షణ, సాంకేతికత, మన దేశాన్ని రక్షించడానికి ఆధునిక యుద్ధానికి మన సంసిద్ధతను చూపించింది, ఇది ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసింది.

ప్రధాని మోదీ నాయకత్వంలో, మన



దేశం ఉన్నతంగా నిలుస్తోంది. ఉద్దేశ్యంలో శాంతియుతంగా ఉంటుంది. శక్తిలో బలీయమైనది. భారతీయులుగా మనం ఐక్యంగా ఉంటాము. ఎల్లప్పుడూ దేశాన్ని ముందుంచుతాము” అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## భారత క్రికెట్ చరిత్రలో అద్భుత అధ్యాయం ముగిసింది

**టెస్ట్ క్రికెట్‌కు కోహ్లి రిటైర్మెంట్‌పై చంద్రబాబు వ్యాఖ్య**

అమరావతి (చైతన్య రథం): టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి వీడ్కోలు పలకడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. విరాట్ నాయకత్వ లక్షణాలు లక్షలమందికి స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ‘అద్భుత అధ్యాయం ముగిసింది’ అంటూ చంద్రబాబు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ‘టెస్టు క్రికెట్ నుంచి విరాట్ కోహ్లి రిటైర్మెంట్‌తో భారత క్రీడా చరిత్రలో ఓ అద్భుత అధ్యాయం ముగిసింది. క్రికెట్‌లో అతడి అభిరుచి, క్రమశిక్షణ చాలామందిలో స్ఫూర్తినింపాయి. విరాట్ కోహ్లి దేశానికే గర్వకారణం. అతడి తదుపరి ప్రయాణం.. విజయపథంలో సాగాలని ఆకాంక్షిస్తున్నా’ అని పేర్కొన్నారు.



## లక్షలాదిమందికి స్ఫూర్తి కోహ్లి

- అద్భుతమైన ఆటతో క్రికెట్ ప్రమాణాలు పెంచాడు
- టెస్ట్‌లకు వీడ్కోలుపై మంత్రి లోకేష్ స్పందన

అమరావతి (చైతన్యరథం): క్రికెట్‌లో అత్యుత్తమమైన టెస్ట్ క్రికెట్ నుండి ఒక లెజెండ్ నిష్క్రమణతో మనసు భారంగా ఉందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకటంపై ఎక్స్‌లో మంత్రి లోకేష్ స్పందించారు. ఆట పట్ల విరాట్ చూపించే ప్రేమ, అంకితభావం, నిబద్ధత భారత్ టెస్ట్ క్రికెట్ చరిత్రను పునర్ నిర్వచించాయని కొనియాడారు.కోహ్లి అద్భుతమైన ప్రతిభతో క్రికెట్ ఆట ప్రమాణాలను ఎంతో ఎత్తుకు పెంచటమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలిచాడన్నారు. మోయలేని అంచనాల బరువుతో



మైదానంలో దిగిన ప్రతిసారీ తనదైన శైలిలో చూడచక్కని షాట్లతో స్థిరంగా రాణించి మెప్పించిన అతి తక్కువమంది క్రికెటర్లలో ఒకడిగా కోహ్లి మెరిశాడని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

# మంత్రి లోకేష్ చొరవ.. ఏపీలో గెస్ట్ లెక్చరర్లకు జీతాలు పెంపు

**- జీవో విడుదల చేసిన ప్రభుత్వం**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో గెస్ట్ లెక్చరర్‌లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఏపీలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం గంటకు ఇస్తున్న రూ. 150 పారితోషికాన్ని రూ.375కు పెంచగా, నెలకు గరిష్టంగా రూ.27,000గా నిర్ణయించింది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని తాజాగా విడుదలైన జీఓ లో తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని 475 జూనియర్ కాలేజీల్లో పనిచేసే 1177 మంది గెస్ట్ లెక్చరర్లు లబ్ధి పొందనున్నారు.

# నెలాఖరుకు కాలువల పనులు పూర్తి

- అవసరమైన చోట్ల 7రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు
- సీఈలు, ఎస్ఈలు నిరంతరం పర్యవేక్షించాలి
- అన్ని అత్యవసర పనులూ నాణ్యతతో చేయాలి
- ఇరిగేషన్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి నిమ్మల ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా కాలువల్లో పూడిక తీత, గుర్రపుడెక్క, తూటికాడ తొలగింపు, షట్టర్లు, గేట్ల మరమ్మత్తులు, గ్రీజు పెట్టడం వంటి నిర్వహణ పనుల కోసం ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ 344 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఈ పనులను స్వీయ పర్యవేక్షణ చేస్తూ, మే చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. సోమవారం విజయవాడలోని జలవనరుల క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ఈలతో మంత్రి నిమ్మల టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గుర్రపుడెక్క, తూటికాడ వంటి వాటి తొలగింపుకోసం, మందుల పిచికారీకి డ్రోన్లు సైతం వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు పిలవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. నిర్వహణ, మరమ్మత్తు పనులను చేపట్టి ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభానికి ముందుగానే నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావడం ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని చీఫ్ ఇంజనీర్‌కు ఇవ్వాలని ఆదేశించారు. సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలి. ఇలా పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎట్టి పరిస్దితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నిమ్మల తేల్చి చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రజా నాయకుడు పల్లా

- జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకుల అభినందనలు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు



అమరావతి (చైతన్యరథం): పీపుల్స్ లీడర్ పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో రాష్ట్రంలో టీడీపీ మరింత శక్తిమంతంగా ఎదుగుతుందని పార్టీ నేతలు ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేట్ కట్ చేసి పల్లా శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నేతలు మాట్లాడుతూ 2024ఎన్నికల్లో రికార్డుస్థాయిలో 95,235 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి, రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ సాధించిన శాసనసభ్యునిగా పల్లా శ్రీనివాసరావు గుర్తింపు పొందారన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆయనచేసిన పోరాటంతో"పీపుల్స్ లీడర్"గా నిలిచారన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను,పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంలో ఆయన నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. ప్రజా సేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆరోగ్యంగా, దీర్ఘాయుషుతో ఉండాలని టీడీపీ కుటుంబం సభ్యులు ఆకాంక్షిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ మరింత బలపడి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కృషి చేస్తుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నిలాయపాలెం విజయ కుమార్, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోను గుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు కల్లం సాంబిరెడ్డి, ఏవి రమణ, రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోడూరు అఖిల్,ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దారు నాయక్, టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇది ప్రజా ప్రభుత్వం

- ప్రజా స్వేచ్ఛకు ఎలాంటి ఇబ్బంది ఉండదు
- గత ప్రభుత్వంలో తప్పు చేసినవారికి శిక్ష తప్పదు
- గతంలో విద్యుత్ శాఖను ఆదాయ వనరుగా వాడుకున్న జగన్ సర్కార్
- కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచలేదు, ఇకపైనా పెంచదు
- యాక్సిస్ ఒప్పందంతో పీక్ అవర్స్‌లో రూ.4.60 కే యూనిట్ విద్యుత్
- వాస్తవాలు దాచేసి బురద జల్లేందుకు వైసీపీ నేతల దుష్ప్రచారం
- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి స్పష్టీకరణ



ఒంగోలు (చైతన్యరథం): తప్పు చేసిన వారికి మాత్రమే రెడ్ బుక్ వర్తిస్తుందని... వారు కచ్చితంగా శిక్షను అనుభవిస్తారని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజలు స్వేచ్ఛకు ఎలాంటి ఇబ్బంది ఉండదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి సర్కార్ విద్యుత్ శాఖను ఆదాయ వనరుగా వాడుకుని ప్రజలపై మోయలేని భారం మోపిందని మండిపడ్డారు. మద్దిపాడు మండలం, ఏడుగుండ్లపాడులో శ్రీ హర్షిణీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాలను మంత్రి గొట్టిపాటి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై ఆయన ముచ్చటించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయ అవగాహన కలిగి ఉండాలని వారికి సూచించారు. రాజకీయ చైతన్యంతోనే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులతోనే అది కార్యరూపం దాల్చుతుందని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

అనంతరం మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చాక ఎటువంటి విద్యుత్ ఛార్జీలను పెంచలేదన్నారు. ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఇకపైనా విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్నారు. గత వైసీపీ పాలనలో జగన్‌మోహన్ రెడ్డి స్వలాభం కోసం, అధికార దుర్వినియోగంతో విద్యుత్ శాఖను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. యాక్సిస్ ఎనర్జీతో యూనిట్ రూ.5.12తో కొనుగోలుకు గత ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ఒప్పందాన్ని సవరించి రూ.4.60లకే యూనిట్ విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేసుకున్నామని గొట్టిపాటి వివరించారు. ప్రజలపై ఎక్కువ భారం పడకుండా.. వారికి తక్కువ ధరకే విద్యుత్‌ను అందించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా అధిక విద్యుత్ వినియోగ సమయంలో (పీక్ అవర్స్)లో యూనిట్ రూ.4.60కే లభిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా... విద్యుత్ ఛార్జీలను పెంచకుండా.. నాణ్యమైన విద్యుత్‌ను అందించేలా ముందుకు వెళుతున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగానే విద్యుత్ ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. అందులో భాగంగానే సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని.., ప్రజలు స్వేచ్ఛగా తిరిగే ప్రజాస్వామ్య ప్రభుత్వమన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ మోహన్ రెడ్డి పదే పదే బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నాడని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉగ్రవాదులను చావుదెబ్బ తీశాం

- మన బలగాల శక్తి,సామర్థ్యాలకు సెల్యూట్
- ఏ రూపంలో ఉన్నా ఉగ్రవాదాన్ని తుదముట్టిస్తాం
- ప్రోత్సహించేవారినీ వదలం
- అణు బెదిరింపులకు లొంగేది లేదు
- మన సైన్యం దెబ్బకు పాక్ బెంబేలు
- కాల్పుల విరమణ కోసం కాళ్లబేరానికి
- భారత్ షరతుల మేరకే చర్చలు
- జాతినుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం

న్యూఢిల్లీ: ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి సోమవారం రాత్రి జాతినుద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌గా గట్టిగాహెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు.

### సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది

గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక శక్తిని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూపిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించిందని ప్రధాని ఉద్వేగంతో చెప్పారు.

### పాకిస్థాన్ బెంబేలెత్తిపోయింది

పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిస్సైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహవల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తామో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిస్సైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని ప్రధాని మోదీ గుర్తుచేశారు.



### పాక్ రక్షణ వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నం

రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచి పెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిస్సైళ్లను సరిహద్దులు దాటకుండానే భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు చిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే మిస్సైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిస్సైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించిందని ప్రధాని మోదీ అన్నారు.

### భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు

ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్‌ను ఇక సహించేది లేదు. అణుశక్తి. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడున్నా.. భారత్ తుదముట్టించి తీరుతుంది. భారత రక్షణదళాల సామర్థ్యం ఏమిటన్నది ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసింది. సాంకేతిక యుద్ధంలో భారత్ పరిణతి, ఆయుధ సంపత్తిని ప్రదర్శించింది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో, శక్తిమంతమైనవో భారత్ ప్రదర్శించింది. ఈ యుగం.. యుద్ధాలది కాదు.. ఉగ్రవాదానికి అంతకంటే కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలకు, దాడులకైనా భారత్ వెనకాడదు – ఉగ్రవాదులకు అన్నపానీయాలు అందించే ఎవరినీ భారత్ ఉపేక్షించదు. పాకిస్థాన్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానే తుడిచిపెట్టాలి. టెర్రరిజం, చర్చలు.. రెండూ ఏకకాలంలో ఉండవు. ఉగ్రవాదం, వాణిజ్యం.. రెండూ ఏకకాలంలో ఉండవు. ఉగ్రవాదం, నీటిపంపిణీ.. రెండూ ఏకకాలంలో ఉండవు. అణుదాడుల బెదిరింపులకు భారత్ బెదిరే ప్రసక్తే లేదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి దాడులకైనా భారత్ వెనకాడదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ గట్టిగా హెచ్చరికలు పంపారు.

---

# కక్ష సాధింపు చర్యలు లేవు




- తప్పు చేసిన వారిపైనే చట్ట ప్రకారం చర్యలు
- వైసీపీ హయాంలోనే రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం
- సాక్షాత్తూ శాసనసభలోనే నాపై దాడి చేశారు
- వైసీపీ చేసిన పాపాలు, మోసాలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు
- మీడియాతో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

ఒంగోలు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని, వైసీపీ హయాంలోనే రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. సోమవారం నాడు ఒంగోలుసమీపంలోని ఏడుగుండ్ల పాడులో నూతనంగా నిర్మించిన హర్షిణి మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రకాశం జిల్లాలో నూతనంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం శుభ పరిణా మమని, ఈకళాశాల ఏర్పాటుతో సమీప గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు తక్కువ ఫీజులతో ఇంజనీ రింగ్ చదివే అవకాశం లభిస్తుందన్నా రు. కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని,లోకేష్ మంత్రిగావిద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని మంత్రి డోలా అన్నారు. అనంతరం మీడియాతో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం లేదని, కూటమి కూటమి ప్రభుత్వం ఎవరి పైనా కక్ష సాధింపు చర్యలకు పాల్పడ దం లేదని తెలిపారు. తప్పు చేసిన వారిపైనే చట్టపరంగా చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. గత వైసీపీ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందని, పోలీసుల్ని అడ్డం పెట్టుకొని టీడీపీ నేతలను కనీసం బయటకు కూడా రాని వ్వలేదన్నారు. సాక్షాత్తు రాష్ట్ర శాసన సభలోనే వైసీపీ ఎమ్మెల్యేలు తనపై దాడి చేశారని మంత్రి డోలా అన్నారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలు చేసిన పాపాలు, మోసాలకు ప్రజలు ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పారని మంత్రి డోలా అన్నారు.

# కష్టాల్లో ఉన్న పొగాకు రైతుల్ని బయ్యర్లు ఆదుకోవాలి

- లాభ, నష్టాలతో సంబంధం లేకుండా పొగాకు కొనుగోళ్లు చేయాలి
- ప్రతి కంపెనీ దామాషా ప్రకారం ఆక్షన్‌లో గ్రేడ్ 2,3 పొగాకు కొనాలి
- తేల్చిచెప్పిన ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఒంగోలు(చైతన్యరథం): సరైన డిమాండ్, గిట్టుబాటు ధరలు లేక కష్టాల్లో ఉన్న పొగాకు రైతుల్ని బయ్యర్లు ఆదుకోవాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. పొగాకు రైతుల సమస్యలపై ఒంగోలు కలెక్టరేట్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామితోపాటు జిల్లా కలెక్టర్, ఐటీసీ ఛైర్మన్, ఈడీ, పలువురు ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన వివిధ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... గత రెండు, మూడు సంవత్సరాలుగా పొగాకు కొనుగోలు చేసిన బయ్యర్లు, కంపెనీలు ఎంతో లాభపడ్డాయని తెలిపారు. ఆ సమయంలో రైతులకు కూడా పొగాకు పంటలాభాలు తెచ్చి పెట్టిందన్నారు. లాభాలు వచ్చినప్పుడు అందరూ కలసి పంచుకున్నట్లే...ప్రస్తుత పరిస్థితుల్లో బయ్యర్లు, వ్యాపారులు ముందుకు వచ్చి పొగాకు రైతుల్ని కాపాడు కోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బ్రెజిల్,జింబాబ్వేవంటి దేశాల్లో పొగాకు అధికదిగుబడి రావడంతో, అంతర్జాతీయ మార్కెట్‌లో పొగాకుకు కొంతమేర డిమాండ్ తగ్గిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 160, 170 మిలియన్ టన్నులు పొగాకు దిగుబడిరావాల్సి ఉన్నా... దేశంలో 240 మిలియన్ టన్నుల పంట వచ్చిందని వివరించారు. దీనితో పొగాకు రైతులకు కొంత మేర ఇబ్బంది కలిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమయంలో రైతుల్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రేడ్ 1 కొనుగోళ్లకు ముందుకు వచ్చిన బయ్యర్లు గ్రేడ్ 2, 3 రకాలను కూడా కొనుగోలు చేయాల్సిందేనని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అధిక ఉత్పత్తి పేరుతో పొగాకు ధరల్ని తగ్గించడం మంచిపద్ధతి కాదన్నారు. లాభ, నష్టాలను బేరీజువేసుకోకుండా, ప్రతికంపెనీ విధిగా ఆక్షన్‌లో పాల్గొని అన్నిరకాల పొగాకును దామాషా ప్రకారం కొనుగోలు చేసి రైతుల్లో ఆందోళన తగ్గించి వారికి మేలుచేయాలని సూచించారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నష్టం కలుగకుండా చూడాల్సిన బాధ్యత బయ్యర్లు, వ్యాపారులపై ఉందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

# నర్సుల సేవలు వెలకట్టలేనివి

- సమస్యలను వైద్య మంత్రి దృష్టికి తీసుకెళతా
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్
- పిఠాపురం నియోజకవర్గ నర్సులతో భేటీ
- ఉత్తమ సేవలందించిన వారికి సత్కారం

మంగళగిరి (చైతన్యరథం): వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామా న్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసు కువస్తున్నారని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కొనియాడారు. నిస్వార్థంగా వారు అందిం చే సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్క రించుకుని మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులతో సోమవారం ఆయన సమావేశమ య్యారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మంది స్టాఫ్ నర్సులను సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపా డుతున్న నర్సుల సేవలు ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదా నికి గురైనప్పుడు ఆసుపత్రిలో ఉన్న సమయంలో



అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. అప్పుడే మిమ్మల్ని కలసి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిమ్మల్ని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.

## ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు

**- పల్లా శ్రీనివాసరావు**




గాజువాక (చైతన్యరథం): తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు, కార్యకర్తలు, శ్రేయోభి లాషులు, అభిమానులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. మీరు చూపిన ప్రేమ, విశ్వాసం నాకు మరింత బాధ్యతను పెంచాయి. ఈ ఆత్మీయత ఎప్పటికీ మర్చిపోలేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలు, ఆలోచనలు రాష్ట్ర అభివృద్ధికి దృఢమైన మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. యువనేత నారా లోకేష్ దిశానిర్దేశంలో రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మనమందరం అంకితభా వంతో పనిచేద్దాం. పార్టీ కట్టుబాట్లకు అనుగుణంగా పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిబద్ధతతో ముందుకు సాగుదాం. సమసమాజ నిర్మాణమే మన లక్ష్యం. రాష్ట్రాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని పల్లా పిలుపు ఇచ్చారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**ప్రజలు జాగ్రతలు తీసుకోవాలి**

**విపత్తుల నిర్వహణ ఎండీ కూర్మనాథ్**




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతుందని విపత్తుల నిర్వ హణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా నరస రావుపేట మండలం కాకానిలో 43.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత, 17 జిల్లాల్లో 41 డిగ్రీ లకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. మంగళవారం 42 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం-4, విజయ నగరం-2, పార్వతీపురం మన్యం-11, కాకినాడ -3, తూర్పుగోదా వరి-1 మండలాల్లో తీవ్ర వడగాల్పులు(21), మరో 32 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. శ్రీకాకుళం-2, విజయనగరం-14, పార్వతీ పురం మన్యం-2, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-4, తూర్పుగోదావరి -7 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం 22 మండలాల్లో తీవ్ర, 36 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. గురువారం రాష్ట్రంలో ఓ మోస్తారు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు.

## నర్సులకు ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో వారి సేవలు అద్వితీయం
- అంకితభావం, కరుణ, సేవల కలయికే వృత్తి
- ఆసుపత్రుల్లో సేవలపై సంతృప్తి సూచీ పెరిగింది
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్
- అంతర్జాతీయ నర్సుల దినోత్సవానికి హాజరు



విజయవాడ (చైతన్యరథం): చిత్తశుద్ధి, కరుణ, సానుభూతి, మానవత్వం, అంకితభావా లు కలగలిపితే నర్సులు అని, ఈ వృత్తిని ఎంచుకున్నందుకు అభినందనలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భం గా సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్, మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నర్సింగ్ వృత్తికి సేవా భావంతో పనిచేస్తేనే న్యాయం చేయగలరని అన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఏ విధంగా పాటుపడతారో..వైద్యరంగంలో పనిచేస్తున్న వారు సైనికుల కన్నా తక్కువేమీ కాదన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. రోగులకు చిరునవ్వుతో సేవలం దించి వారిని చిరునవ్వుతో ఇంటికి పంపించేలా పనిచేయాలన్నారు. సీఎం చంద్రబాబు బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ.20 వేల కోట్లు కేటాయించారన్నారు. ఏపీ నర్సింగ్ కౌన్సిల్ లో రాష్ట్ర విభజన తరువాత 1,20,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. గత ప్రభుత్వం చెప్పిన జీరో వేకెన్సీ పాలసీలో డొల్లతన మేం బయటపెట్టామన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో 5,300 నర్సింగ్ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. ప్రతీ సంవత్స రం 2,600 మంది ఇతర దేశాల్లో నర్సింగ్ ఉద్యోగాల కోసం రిజిస్టర్ చేసుకుంటున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఎంవోయూ చేసుకుని 8 విదేశీ భాషలు వారికి నేర్పి స్తాం. అర్హత లేని నర్సులు ఎక్కడా ఉండకూడదనే శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న నర్సింగ్ కాలేజీలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. నర్సింగ్ రిజిస్ట్రేషన్‌ను ఆన్‌లైన్‌లో ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా చర్యలు తీసు కుంటున్నా మని వివరించారు. 11 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై సంతృప్తి సూచీ 40 శాతం నుంచి 75 శాతానికి చేరిందని వివరించారు. రాబోయే ఐదేళ్లలో ఇంకా కాలేజీల్లో సీట్లు పెరుగుతాయని, నేషనల్ మెడికల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళతామన్నారు. మొట్టమొదటి సారిగా నర్సింగ్ రంగంలో అత్యంత ప్రతిభ కనబర్చిన ఐదుగురు నర్సులకు ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు ఇచ్చినట్లు తెలిపారు. నర్సింగ్ రంగంలో సేవలను ప్రోత్సహించేం దుకు భవిష్యత్తులోనూ ఈ అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవార్డులు అందుకున్న వారిలో విశాఖపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం.సత్యవల్లి, విశాఖపట్నం అమెరికన్ ఎన్‌ఆర్‌ఐ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ సిబా ఫ్రాన్సిస్, రేణిగుంట పీహెచ్‌సీ ఎంపీహెచ్ డబ్ల్యూ పి.రోహిణి, జంగారెడ్డిగూడెం ఎన్ఎంఎన్ ఏరియా ఆసుపత్రి స్టాఫ్ నర్స్ మేడిడి నిరీక్షణ కుమారి, తిరుపతి పద్మావతి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ బి.గంగాభవాని ఉన్నారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహం, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (అకడమిక్) రఘునందనరావు, ఏపీ నర్సెస్ అండ్ మిడ్‌వైవ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ కే.సుశీల, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీ.వెంకటేశ్వరరావు, ట్రైన్డ్ నర్సెస్ అసోసియే షన్ ఆఫ్ ఇండియా మాజీ వైస్ ప్రెసిడెంట్ జెనీ కెంప్, డిప్యూటీ డైరెక్టర్ (నర్సింగ్) ఎస్.జ్యోతి, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరలు పాల్గొన్నారు.

## తొమ్మిది నెలల్లోనే రూ.3 కోట్ల సీఎం సహాయనిధి

- అపత్కాలంలో నిరుపేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్
- పాత మెడికల్ బిల్లులు ఉన్నా ఆర్థికసాయం
- గృహ నిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి
- నూజివీడులో లబ్ధిదారులకు ఎల్‌వోసీ పత్రాలు




నూజివీడు (చైతన్యరథం): అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో కేవలం తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 332 మందికి రూ.2,46,69,602 కోట్లు అందించిన ట్లు తెలిపారు. ఆనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలకు చికిత్స కోసం ఆర్థిక సహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రి దృష్టికి తీసుకురాగా మెరుగైన చికిత్స నిమి త్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.52,46,68,602 లక్షలు మంజూరు కాగా ఎల్‌వోసీ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. వైద్యం చేయించుకున్న వారికి సుమారు రూ.2 కోట్లు చెక్కులు బాధితులకు అందించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా తుంగలో తొక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యపరికరాలు, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. అంతేకాకుండా గతంలో వైద్యం చేయించుకున్న మెడికల్ బిల్లులు ఉంటే ముఖ్యమం త్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తామని, నేరుగా తనను కలిసి ఆర్థిక సహాయం పొందవచ్చున్నారు. వైద్యం కోసం ఎమర్జెన్సీ సమయంలో నేరుగా నాతో మాట్లా డి ప్రభుత్వం నుంచి మెరుగైన వైద్యసేవలు పొందాలని సూచించారు. ఏ ఒక్క పేదవాడు డబ్బు లేక మెరుగైన వైద్యానికి దూరం కాకూడదనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం వేల కోట్లు వెచ్చిస్తుందని తెలిపారు.

చైతన్యరథం

# ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు

- తాగునీటికి ముందస్తు చర్యలు చేపట్టాలి
- ఉపాధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశం
- జిల్లా సమీక్ష మండలిలో అధికారులకు దిశానిర్దేశం




ఒంగోలు(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు పేదలకు అందించడంతో పాటు ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమగ్రమైన ప్రణాళికలతో పనిచేయాలని దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావే శ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. తొలుత ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణాలర్పించిన వీరజవాన్‌లకు నివాళులర్పిస్తూ మంత్రు లు, అధికారులు, ప్రజాప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావే శంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డ్రింకింగ్ వాటర్, పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లి యోజన, పీజీఆర్ఎస్ తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించి ఆయా కార్యక్రమాల అమ లులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. తొలుత ఉపాధి హామీ పనుల పురోగతిపై చర్చించారు. ఉపాధి కల్పించడంతో పాటు జరుగుతున్న పనులు సత్వరం పూర్తిచేసేలా ఆదేశించారు. ఎక్కడా ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా వేసవిలో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని 17 మండలాల్లో కరువు ఉన్నదని అధికారులు నివేదికలు ఇచ్చారని, ఆ ప్రాంతాలతో పాటు జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి సమగ్రమైన ప్రణా ళికతో జిల్లా యంత్రాంగం మంత్రి డోలా వీరాంజనేయ స్వామి నాయకత్వంతో ముందు కుసాగాలని సూచించారు. ఏపీ గ్రామాల్లో రక్షిత తాగునీటి పథకాలకు మరమ్మతులు చేయించాల్సి ఉంది? అవసరమైన నిధులు తదితర వివరాలతో వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జలజీవన్ మిషన్ కింద ఐదేళ్లలో ఎటువంటి పనులు చేపట్టలేద ని, కార్యక్రమాన్ని గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కరు వు పీడిత ప్రకాశం జిల్లాలో తాగునీటి పథకాలను మరింత వేగవంతం చేయడానికి కృషిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించేందుకు బోర్డు అధికారులతో మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. పట్టణ, నగర ప్రాంతాల్లో ఖాళీ స్థలాల అభివృద్ధికి ఎటువంటి ప్రాజెక్టులు పెడితే బాగుంటుంది, నగర కార్పోరేష న్‌కు ఆదాయం వనరులు ఎలా సమకురుతా యన్న అంశంపై ఒంగోలు ఎంపీ నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పోరేషన్ సంస్థను తీసుకురావడం జరిగిందని, ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనికి ప్రభుత్వ సహకా రం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృ ద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నా రు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తి చేసేలా కృషి చేయ డం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల తాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లాలో ఫారం పాండ్స్ నిర్మాణాలు పెద్దఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. మూగ జీవాలకు కుడా తాగునీటిని అందించే లక్ష్యంతో ఉపా ధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టెల నిర్మాణాలను జిల్లాలో చేపట్టినట్లు తెలి పారు. సమావేశంలో ఆయా నియోజకవర్గాల ప్రతినిధులు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం, ఎస్.ఎన్‌పాడు, కందుకూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, టి.చంద్రశేఖర్, బి.ఎన్.విజయకు మార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివా సులరెడ్డి, ఏపీ మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ పి.విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## ఆర్డీఎస్ స్కీంతో 24 గంటల మెరుగైన విద్యుత్

- ఇబ్బంది లేకుండా కరెంటు పోల్స్ నాటాలి
- త్వరితగతిన పనులు పూర్తిచేయాలి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశం

రాయచోటి(చైతన్యరథం): ఆర్డీఎస్ స్కీం ద్వారా గ్రామాలలో 24 గంటలు మెరుగైన విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి ఆర్డీఎస్ స్కీంపై ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం గ్రామాలలో అన్ని మౌలికవసతులు కల్పించి అభి వృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామాని కి ఆర్డీఎస్ స్కీం ద్వారా త్రీఫేస్ కనెక్షన్ ఇచ్చి 24 గంటలు మెరుగైన విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో జరుగుతున్న ఆర్‌డీఎస్ స్కీంను వేగవం తం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ నిర్వహణలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవాలని తెలిపారు. ఆర్డీఎస్ స్కీం అమలుతో గ్రామాలలో చిన్నచిన్న పరి శ్రమలు ఏర్పాటు చేసుకుని గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కోరారు. అంతేకాకుండా గ్రామాలకు త్రీఫేస్ సప్లై ఇవ్వడం వల్ల ఎర్త్ సమస్యలు రాకుండా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చ న్నారు. గతంలో ప్రజలు లో ఓల్టేజ్ సమస్య వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని, ఇక నుంచి అటువంటి సమస్య ఉండదని స్పష్టం చేశారు. కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఆర్డీఎస్ స్కీం ద్వారా మారుమూల గ్రామాలలో సైతం చిన్నచిన్న పరిశ్ర మలు ఏర్పాటు చేసుకుని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు పొందవచ్చున్నారు. ఈ స్కీం ప్రోగ్రెస్ పెంచి త్వరగా పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందులో భూ సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమకు తెలి యజేసి పరిష్కరించుకోవచ్చునని సూచించారు.

# బాలికపై అఘాయిత్యం.. రాజీకి బెదిరింపులు

**నిందితులకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారు - ప్రజావినతుల్లో బాధితురాలి తండ్రి ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన మంత్రి నిమ్మల, ఎమ్మెల్సీ రాజశేఖరం**



మంగళగిరి(చైతన్యరథం): ఇంట్లో ఒంటరిగా ఇంట్లో ఉన్న కుమార్తెపై మిద్దె ఈశ్వర్, మిద్దె నాగరాజు, మిద్దె పాపారావు అఘాయిత్యానికి పాల్పడ్డారని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలానికి చెందిన ఓ తండ్రి ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌లో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధిత బాలిక తండ్రి గ్రీవెన్స్‌కు వచ్చి సమస్యను వివరించారు. తన కుమార్తెపై అఘాయిత్యానికి ఒడిగట్టిన దుర్మార్గులపై చర్యలు తీసుకోవాలని తిరువూరు పోలీసుస్టేషన్‌కు వెళితే వారు దోషులకు శిక్ష పడేలా చేస్తామని నమ్మబలికి తరువాత వారితో కుమ్మక్కై తమను రాజీ చేసుకోవాలని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై చర్యలు తీసుకుని దోషులకు శిక్షపడేలా చేసి తమకు న్యాయం చేయాలని విన్నవించారు.

తనకు చెందిన ఐదెకరాల భూమిని నాటి వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మార్కెట్ యార్డ్ కోసం తీసుకొని ఇప్పటివరకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని శ్రీ సత్యసాయి జిల్లా నల్లమడ మండలం పెమనకుంటపల్లి తండాకు చెందిన ఆర్.బోడేనాయక్ ఫిర్యాదు చేశాడు. ఐదేళ్ల నుంచి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని.. దయచేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

షెడ్యూల్ కులాల కింద తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఆక్రమించుకున్నారని అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం నాయు డుపల్లి చెరువు గ్రామానికి చెందిన గంగన్న తెలిపారు. వారికి అధికారులు సహకరిస్తూ న్యాయం చేయడంలే దని..విచారించి తమ భూమిని కబ్జా నుంచి విడిపించాలని విజ్ఞప్తి చేశారు.

రాప్తాడు మండలం యర్రగుంట గ్రామంలో చుట్టుపక్కల వారిని విచారించకుండా కోర్టులో ఉన్న భూమికి అధికారులు అక్రమంగా బ్లాస్టింగ్ లైసెన్సు ఇచ్చారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వైసీపీ నేతల అనుచరులకు చట్టాలను పక్కన పెట్టి అధికారులు పనులు చేస్తున్నారని వివరించారు. ఇచ్చిన అక్రమ లైసెన్సులపై విచారణ జరిపి రద్దు చేయాలని కోరారు.

అనకాపల్లి జిల్లా పిసినికాడ గ్రామంలో ఎస్సీలకు సంబంధించిన భూములకు నకిలీ పట్టాలు సృష్టించి వారిపై, వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గంటా నరసింహులు వినతిపత్రం ఇచ్చారు.

తన తండ్రి పేరు మీద ఉన్న భూమిని కొమ్మూరు శ్రీనివాసరావు అక్రమంగా ఆక్ర మించుకొని దౌర్జన్యం చేస్తున్నాడని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేతన కొండ గ్రామానికి చెందిన శిరిగిరి పున్నమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని..న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

తాను 09.04.2025న పనుల నిమిత్తం పొలానికి వెళుతుండగా తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తనను చంపేందుకు యత్నించారని చిత్తూరు జిల్లా సదుం మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన డి.వెంకటరమణ తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేదని.. వారిని పట్టుకుని ప్రాణహాని నుంచి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

గతంలో తాము అర్జీ పెట్టుకోగా అధికారులు స్పందించి దారి సమస్యను పరిష్కరిం చారని.. అయితే ఇది ఓర్వలేని గుళ్లపల్లి సురిబాబు, అతని కుటుంబసభ్యులు దారిలో ఏదోకటి అడ్డుపెడుతూ ఆడవారితో తిట్టిస్తున్నారని కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామానికి చెందిన గుళ్లపల్లి దుర్గాప్రసాద్‌రావు ఫిర్యాదు చేశారు. వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.



గతంలో ప్రభుత్వం తమకు పొలాలు కేటాయించి డీకే పట్టా ఇచ్చిందని.. దానిపై బ్యాంకుల్లో లోన్లు కూడా తీసుకున్నామని చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం ఆళ్లమడుగు గ్రామానికి చెందిన కె.జగన్నాథం, ఎమ్.చంద్రమ్మ, ఎం.విజయ వివరిం చారు. నేడు తమ భూమిని సర్వే చేసి హద్దులు చూపమంటే రికార్డుల్లో భూ వివరాలు లేవంటూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

తాము 2022లో నున్నలో ఇల్లు కొనుక్కున్నామని.. ఇటీవల తమ పక్కన మరొకరు ఇల్లు కొనుక్కొని వారికి దారిలేకపోయినా దారి ఉన్నట్లు ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి తమను బెదిరిస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నున్నకు చెందిన కె.వల్లి ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

# ఏపీపీఎస్సీ స్కామ్‌లో గౌతమ్ సవాంగ్ హస్తం

- తాడేపల్లి పెద్దలతో కలిసి అక్రమాలకు పాల్పడారు
- ఏ తప్పూ చేయకపోతే పదవీ విరమణ ఎందుకు చేశారు?
- అనుయాయులైన సంస్థకు పేపర్లు దిద్దే కాంట్రాక్టు
- చదువురాని వాళ్లతో దిద్దించి ఫలితాలు తారుమారు చేశారు
- కోర్టు చీవాట్లు పెట్టినా నిజాలు దాచి అబద్ధాలు చెప్పారు
- ఆయన వెనుక ఎవరుండి ఈ కథ నడిపించారో తెలియాలి
- సవాంగ్, పీఎస్ఆర్ ఆకృత్యాలు చేస్తుంటే సభ్యులేం చేస్తున్నారు?
- ఏపీపీఎస్సీ అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటారా?
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్



మంగళగిరి(చైతన్యరథం): ఏపీపీఎస్సీ స్కామ్‌లో తాడేపల్లి పెద్దలతో సహా అప్పటి చైర్మన్ గౌతమ్ సవాంగ్ హస్తం ఉందని బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో ఏపీపీఎస్సీ చైర్మన్‌గా నియమి తులైన గౌతమ్ సవాంగ్ ఏ తప్పు చేయకపోతే ఎందుకు వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకు ని పారిపోయాడో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సవాంగ్ అనేకమంది ఏపీపీఎస్సీ అభ్యర్థుల పొట్టకొట్టాడు..అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ పీఎస్ఆర్ ఆంజనేయులుపై కూడా కేసు పెట్టారు..కామ్ సైన్ చైర్మన్ మధుపై కూడా కేసు నమోదు చేశారు. అత్యంత కీలకమైన వ్యక్తి పీఎస్ఆర్ ఆంజనేయులు, అప్పట్లో చైర్మన్‌గా ఉన్న గౌతమ్ సవాంగ్‌లు కోర్టుకు అనేక అబద్ధాలు చెప్పి ఏపీపీఎస్సీ అభ్యర్థులు వేసిన కేసును దారి మళ్లించారన్నారు. కోర్టు తీర్పు రాకుండానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇంకా మూడేళ్లు సర్వీసు ఉండగానే హడావిడిగా గౌతమ్ సవాంగ్ వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుని రిజైన్ చేసి పారిపోయాడని తెలిపారు.

**వారి అనుయాయులకు పేపర్లు దిద్దే కాంట్రాక్టు**

సాధారణంగా ఏపీపీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలంటే సుప్రీంకోర్టుకు వెళ్లాలి. పార్ల మెంటుకు పోవాలి. ఒక కమిటీ వేయాలి. అసలు ఏపీపీఎస్సీ చైర్మన్‌ను తొలగించడం అసాధ్యం. అలాంటిది తన పదవినే స్వయంగా వదలి పారిపోయారు. గోల్‌మాల్‌లో తన ప్రమేయం లేకపోతే ఎందుకు పారిపోతాడు? 2018లో టీడీపీ హయాంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ తరువాత అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహించింది. ఏపీపీఎస్సీ పరీక్షా పత్రాలను దిద్దేవారికి ఒక అర్హత అంటూ ఉండాలి. అలాకాకుండా పీఎస్ఆర్ ఆంజనే యులు, అప్పటి ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్‌లు వారి అనుయాయులైన వ్యక్తికి చెందిన కామ్ సైన్ అనే సంస్థకు గ్రూపు 1 పేపర్లు దిద్దడానికి కాంట్రాక్టు ఇచ్చారు. చాలా రహస్యంగా నిర్వహించాల్సిన పేపర్ల దిద్దే కాంట్రాక్టును ఎవరికో తెలియని వారికి ఇచ్చా రు. వర్క్ ఫ్రమ్ హెూమ్ పద్ధతిలో పేపర్లు దిద్దించారు. ఈ వ్యవహారం తెలిసి అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. మాన్యువల్‌గా చేయాల్సిన వాల్యుయేషన్ డిజిటల్‌గా చేశారు. జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని అభ్యర్థించారు. కోర్టు అధికారులకు చీవాట్లు పెట్టింది. స్వయంగా దిద్దే విధంగా ఏర్పాట్లు చేయాలని అప్పటి ఏపీపీఎస్సీ సెక్రటరీ పీఎస్ఆర్ ఆంజనేయులుకు మొట్టికాయలు వేసి మరీ చెప్పింది. రాజ్యాంగబద్ధమైన వ్యక్తి, చైర్మన్ ఉదయ్‌భాస్కర్‌ను కాకినాడ జైల్లో వేశారు. జగన్‌రెడ్డి అండ్ కో ఆయనను చాలా హింసిం చారు. టీడీపీ హయాంలో నియమితులయ్యారనే కక్షతోనే అలా చేశారు. అయనను అవమానిస్తూ తనను ఛాంబర్‌లోకి వెళ్లనీయకుండా బయటే కూర్చోమన్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులుకు కోర్టు చీవాట్లు పెట్టినా అతనిలో మార్పు రాలేదు.

**చదువురాని వారితో పేపర్ల మూల్యాంకనం**

కోర్టు చీవాట్ల అనంతరం రెండవసారి విజయవాడ-గుంటూరు మధ్య ఉన్న హాయ్ ల్యాండ్ అనే ఒక రిసార్ట్‌లో పేపర్లు దిద్దే కార్యక్రమాన్ని మార్చారు. ఆటోడ్రైవర్ల భార్యలు, వెల్డర్లు, కుక్‌లు, వంటవాళ్లు, చంటిబిడ్డలను చంకలో తెచ్చుకున్న మహిళలతో పేపర్లు దిద్దించారు. వీరంతా స్వయంగా హాయల్యాండ్‌కు వచ్చి పేపర్లు దిద్దారు. ప్రొఫెసర్‌లు దిద్దాల్సిన పేపర్లు చదువురాని వారి చేత దిద్దించారు. ఫస్ట్ వేసిన మార్కులకు ఒకటి, రెండు అటుదిటుగా చేసి పేపర్లు రెండవసారి దిద్ది ఫలితాలను తారుమారు చేసి అక్ర మాలకు పాల్పడ్డారు. ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ మోనార్క్ కావడంతో ఇలా చేశారు. మళ్లీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. గౌతమ్ సవాంగ్ అసలు హాయ్‌ల్యాండే లేదని, అక్కడ ఏ పేపర్లూ దిద్దలేదని అబద్ధం చెప్పారు. అభ్యర్థులు రెండవ సారి పేపర్లు దిద్దారని రుజువు కోసం కోర్టుకు ఫుడ్ బిల్స్, సెక్యూరిటీ బిల్స్ తదితర సాక్ష్యాలు సమర్పించారు. రెండవసారి దిద్దిన ఫైల్స్‌ను అప్పటి చైర్మన్ గౌతమ్ సవాంగ్ దాచేశారు. అసలు రెండవ సారే దిద్దలేదని పచ్చి అబద్ధం చెప్పారు.

**సవాంగ్ శిక్షార్హుడే.. వెనుక ఎవరున్నారో తెలియాలి**

గౌతమ్ సవాంగ్, పీఎస్ఆర్ ఆంజనేయులు అనేక అకృత్యాలకు పాల్పడ్డారు. లిక్కర్ కుంభకోణంలో మూలవిరాట్ జగన్ అని సీబీఐ తేల్చింది. అన్ని వేళ్లూ ఆయన వైపే చూపుతున్నాయి. మద్యం కుంభకోణం సీబీఐ ఎలా తేల్చిందో ఏపీపీఎస్సీ అవినీతి కూడా అలాగే బట్టబయలైంది. ఇదంతా తన వాళ్లకే ఉద్యోగాలు రావాలని జగన్ ఆశపడి చేశా రు. అతి కీలకమైన ఉద్యోగాల్లో తన వారిని పెట్టుకోవాలనుకున్న జగన్‌రెడ్డిది హేయమైన చర్య. తన మెడకు చుట్టుకుంటుందని ఊహించే గౌతమ్ సవాంగ్ తన పదవికి రాజీనా మా చేసి పారిపోయాడు. ఏపీపీఎస్సీ అవినీతిలో సవాంగ్ పాత్ర కూడా ఉంది. ఆయన శిక్షార్హుడే. ఆయన పాత్రను పరిశీలించాలని కోరుతున్నాం. గౌతమ్ సవాంగ్ అకృత్యాలను ఏపీపీఎస్ సీ ఎందుకు దాచిపెట్టిందో తెలియాలి. ఎందుకు నిజాలు దాచిపెట్టారు? ఎం దుకు కోర్టుకు అబద్ధాలు చెప్పారు? కోర్టును తప్పుదారి పట్టించాల్సిన అవసరం ఎందుకొ చ్చిందో తెలియాలి. ఎవరు వెనకుండి ఆయనతో ఈ కథ నడిపించారో తెలియాలి. ఈ విషయాలన్నీ పోలీసుల ఎదుట బహిర్గతం చేయాలి. డీజీపీ అయిన తర్వాత ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఇంతమంది విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడానికి మనసె లా ఒప్పింది?

**ఏపీపీఎస్సీ అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటారా?**

మూడు సార్లు వాల్యుయేషన్ చేసి కోర్టుకు అబద్ధాలు చెప్పారు. ఏపీపీఎస్సీకి 8 మంది సభ్యులు ఉంటారు. ప్రతి సభ్యుడికి రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుంది. ఈ సభ్యులకు అత్యున్నత జీతాలు ఉంటాయి. ఒక్కొక్కరికి నెలకు రూ.4.50 లక్షలకు తక్కువ కాకుండా వస్తాయి. చైర్మన్‌కు రూ.5.24 లక్షలు నెలకు జీతం ఉంటుంది. ఈ ఎనిమిది మంది ఏపీపీఎస్సీ సభ్యులు ఇంత అవినీతి జరుగుతుంటే ఏం చేస్తున్నారు? గౌతమ్ సవాంగ్, పీఎస్ఆర్ ఆంజనేయులు ఇన్ని ఆకృత్యాలు చేస్తుంటే సభ్యులేం చేస్తున్నారు? పదవీ చ్యుతులు చేయడానికి ఎవరి తరం కాని ఇలాంటి కీలక పదవికి గౌతమ్ సవాంగ్ ఎందుకు రాజీనామా చేసి పారిపోయారో తేలాలి. ఈ ఐదేళ్లలో కోట్లాది ప్రజాధనం ప్రజల పన్నుల రూపేణ వీరికి దక్కింది. పైగా వీరు అండమాన్, నికోబార్ వెళ్లి ఎంజాయ్ కూడా చేశారు. ఇంత ప్రజాధనం జీతాల రూపేణ పొందుతున్నప్పుడు బాధ్యతగా ఉండా ల్సిందిపోయి ఏపీపీఎస్సీ అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటారా? తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ నిర్వహణ పట్ల బాధ్యతగా ప్రవర్తించింది. అందరూ ప్రొఫెసర్లే. వైసీపీ హయంలో ఏపీపీఎస్సీ మెంబర్లందరూ అనర్హులే. పీఎస్ఆర్ ఆంజనేయులు ఎంత శిక్షార్హుడో..గౌతమ్ సవాంగ్ కూడా అంతే శిక్షార్హుడని స్పష్టం చేశారు.

# ఏపీలో బౌద్ధక్షేత్రాల అభివృద్ధికి కేంద్రం ప్రణాళికలు

## రెండు బుద్ధిస్ట్ సర్క్యూట్‌ల ఏర్పాటుకు చర్యలు - బుద్ధ జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



ఘంటసాల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో బౌద్ధ క్షేత్రాల్ని సరికొత్తగా తీర్చిదిద్దేందుకు కేంద్రం ప్రణాళికలు రచిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం కృష్ణా జిల్లా ఘంటసాలలో రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జరిగిన బుద్ధ జయంతి వేడుకలకు మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఘంటసాల గ్రామంలోని బౌద్ధస్తూపం ప్రాంగణంలో బౌద్ధ సాహితీ - చారిత్రక సదస్సులు మొదలుకొని వివిధ కార్యక్రమాలతో పాటు శయన బుద్ధ ప్రాజెక్టు ఆవరణలో భారీ సాంస్కృతిక ర్యాలీ, బౌద్ధ స్థూపం వద్ద సభ జరిగిన సభల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా సమకాలీన సమాజానికి మంచి సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుద్ధుని జీవిత గొప్పతనాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. వేల సంవత్సరాల తర్వాత కూడా బుద్ధుడు బోధించిన శాంతి, సహనం, అహింస, శాంతియుత సహజీవనం వంటి అంశాలు నేటికీ దిక్సూచిగా నిలవడం అసాధారణమైన విషయం అన్నారు. బుద్ధుడి జీవితం ఓ పాఠం అన్నారు. ఆయన జీవితమే సందేశం అన్నారు.

ప్రాచీన బౌద్ధ క్షేత్రంగా పరిఢవిల్లిన ఘంటసాలలో బుద్ధ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరగడం ఆనందంగా ఉందన్నారు. కేంద్ర పర్యాటక శాఖ దేశంలో బౌద్ధ సర్క్యూట్ ల అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో విశాఖ మొదలుకొని అమరావతి వరకు బౌద్ధారామాలు, బుద్ధుడి ఆనవాళ్లు కలిగిన ప్రాంతాలను కలిపి బుద్ధిస్ట్ సర్క్యూట్ గా చేసేందుకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇప్పటికే ఈ విషయమై దేశ రాజధానిలో కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిశానని, ఈ క్రమంలో బుద్ధుని ఆనవాళ్లు కలిగిన దక్షిణ భారతదేశంలో ప్రత్యేకించి ఏపీకి రెండు బుద్ధిస్ట్ సర్క్యూట్‌లు కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. ఈ నేపథ్యంలో బౌద్ధం ప్రచారంలోకి వచ్చిన విశాఖపట్నంలోని తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను, బుద్ధుని సందేశాన్ని ముందుకు తీసుకెళ్లిన అమరావతి సమీపంలోని ఘంటసాల, భట్టిప్రోలు ప్రాంతాలను సర్క్యూట్‌లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు కేంద్రం సుముఖంగా ఉందన్నారు. ఇప్పటికే సంబంధింత సర్క్యూట్‌లపై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విజ్ఞప్తి మేరకు ఘంటసాల సమీపంలోని పలు పర్యాటక ప్రాంతాలను కలిపి విస్తృతమైన సర్క్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

**రాష్ట్రస్థాయి కార్యక్రమం గర్వకారణం**

సత్యాన్వేషణ కోసం సంచరించి బోధి వృక్షం క్రింద మహా ధ్యానం చేసి జ్ఞానం పొందిన మహా వ్యక్తి గౌతమ బుద్ధుని జన్మ జ్ఞాపకార్థం నిర్వహించిన బుద్ధ జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లిన ఘంటసాలలో బుద్ధ పౌర్ణమి కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కార్యక్రమంగా ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. క్రీ.పూ రెండు, మూడు శతాబ్దాల స్థూపం దగ్గర కార్యక్రమం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. భారతదేశానికి చెందిన మనమంతా శాంతికి అనుకూలమన్నారు. శాంతి వచనాలు అమలు చేసే దృక్పథం ఉన్న జాతి భారత జాతి అని తెలిపారు. ప్రత్యర్థులకు ఏ రకమైన సమాధానం చెప్పాలో ఇప్పటికే నిరూపించామని, అవసరమైతే మళ్లీ చెబుతామని పరోక్షంగా పాకిస్థాన్ అంశాన్ని ఉదహరించారు. రాష్ట్రంలో కళా సాంస్కృతిక వైభవానికి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ శ్రమిస్తున్నారని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు.

బుద్ధ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజ్యసభ మాజీ సభ్యులు కనకమేడల రవీంద్ర, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతిక సమితి సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, అధికారులు, కూటమి నాయకులు, బౌద్ధ భిక్షువులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ ఎండలు... భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



ఎండలు దారెత్తిస్తున్నాయి.. ఉష్ణోగ్రతలు భారీగా పెరగుతుండటం.. తీవ్ర ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఈ క్రమంలోనే.. వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండతీవ్రత పెరుగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకానిలో 43.7ీ%జ% గరిష్ఠ ఉష్ణోగ్రత, 17 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వెల్లడించారు.

నేడు 42 -43.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం-4, విజయనగరం-2, పార్వతీపురంమన్యం-11, కాకినాడ -3, తూర్పుగోదావరి-1 మండలాల్లో తీవ్రవడగాలులు(21), మరో 32 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. బుధవారం 22 మండలాల్లో తీవ్ర, 36 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. గురువారం రాష్ట్రంలో మోస్తారు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. మంగళవారం శ్రీకాకుళం-2, విజయనగరం-14, పార్వతీపురంమన్యం-2, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-4, తూర్పుగోదావరి-7 మండలాల్లో వడగాలులు(32) వీచే అవకాశం ఉందన్నారు.. సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకానిలో 43.7 డిగ్రీలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 43.5 డిగ్రీలు ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 43.3, ఎన్టీఆర్ జిల్లా మొగులూరులో 43.1, తూర్పుగోదావరి జిల్లా చిట్యాల 42.8, ఏలూరులో 42.6 విజయనగరం జిల్లా ధర్మవరంలో 42.5, తిరుపతి జిల్లా గూడూరు 42.3 చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. పల్నాడు 21 ప్రాంతాల్లో, ఎన్టీఆర్ 15, ప్రకాశం 12, బాపట్ల 9, గుంటూరు 8 సహా ఇతర చోట్ల కలిపి 116 ప్రాంతాల్లో 41కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వివరించారు.

ఎండలో బయటకు వెళ్లేప్పుడు నెత్తికి టోపి పెట్టుకోండి లేదా రూమాలు కట్టుకోండి, తెలుపురంగు గల కాటన్ వస్త్రాలను ధరించండి. అదేవిధంగా మీ కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించండి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

**పిడుగులతో కూడిన వర్షాలు..**

మరోవైపు రేపు రాయలసీమ జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పిడుగులు, ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సీఏ పరీక్షల కొత్త తేదీలు వచ్చేశాయి... మే 16 నుంచి పునఃప్రారంభం



ఇండియా- పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో భద్రతాపరమైన పరిస్థితుల రీత్యా సీఏ పరీక్షలను ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) 2025 వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల మే 16 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు ఐసీఏఐ తాజాగా ప్రకటించింది. వాస్తవానికి ఈ పరీక్షలు మే 9 నుంచి 14 వరకు జరగాల్సి ఉంది. తాజాగా దేశంలో భద్రతా పరిస్థితులకు సంబంధించి సానుకూల పరిణామాలు చోటుచేసుకోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐసీఏఐ తెలిపింది. దీంతో సీఐ ఫైనల్, ఇంటర్మీడియట్, ఐఎన్‌టీటీ-ఏటీ (పీక్యూసీ) పరీక్షలను మే 16 నుంచి 24 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని ఐసీఏఐ తన ప్రకటనలో తెలిపింది.

కొత్త షెడ్యూల్ ఇదే..

మే 10 (శనివారం)న జరగాల్సిన తుది పరీక్ష (గ్రూప్ 2) పేపర్ - 5 మే 16 (శుక్రవారం)కి మార్చారు.

మే 13 (మంగళవారం) జరగాల్సిన ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సొల్యూషన్స్, ఇంటర్నేషనల్ టాక్సేషన్ - అసెస్‌మెంట్ టెస్ట్ (INTT-AT) పేపర్ - 2, ఇంటర్నేషనల్ టాక్స్ - ప్రాక్టీస్‌లను కవర్ చేసే ఫైనల్ ఎగ్జామినేషన్ (గ్రూప్-2) పేపర్ - 6లు పరీక్ష మే 18 (ఆదివారం)న నిర్వహించబడుతుంది.

మే 9 (శుక్రవారం)న జరగాల్సిన ఇంటర్మీడియట్ పరీక్షలు (గ్రూప్ -2), పేపర్ - 4, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ పరీక్ష మే 20 (మంగళవారం)కి మార్చారు.

మే 11 (ఆదివారం)న జరగాల్సిన పేపర్ -5, ఆడిటింగ్ అండ్ ఎథిక్స్ పరీక్ష మే 22 (గురువారం)న జరుగుతుంది.

మే 14వ తేదీ (బుధవారం) జరగాల్సిన పేపర్ - 6, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్ పరీక్ష మే 24వ తేదీ (శనివారం)కి మార్చారు.

రీషెడ్యూల్ చేయబడిన పరీక్షలు అవే పరీక్షా కేంద్రాలలో, అదే సమయాలలో అంటే.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని స్పష్టం చేసింది. ఇప్పటికే జారీ చేయబడిన అడ్మిట్ కార్డులు రీషెడ్యూల్ చేయబడిన తేదీలకు చెల్లుబాటులో ఉంటాయి.

## సింహాచలంలో రెండో విడత చందన సమర్పణ - భారీగా తరలివచ్చిన భక్తులు



విశాఖ జిల్లా సింహాచలం అప్పన్నస్వామి రెండో విడత చందనోత్సవం వైభవంగా జరుగుతోంది. ముందుగా అర్చకులు స్వామివారి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం గోవిందరాజస్వామిగా అలంకరించి ఉభయదేవేరుల సన్నిధిలో అభిషేకాలు, వేదపారాయణం నిర్వహించారు. స్థానాచార్యులు దివ్యప్రబంధ గానం చేశారు. పౌర్ణమి సందర్భంగా చందనోత్సవానికి దేశ నలుమూలల నుంచి మత్స్యకారులు తరలివచ్చారు. ఏటా వైశాఖ పౌర్ణమి రోజు వరాహ పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకోవటం ఆనవాయితీగా వస్తున్నట్లు భక్తులు తెలిపారు. స్వామి దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంధి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్‌లో మజ్జిగ, మంచినీరు వితరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి విశేష పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీ స్వామిని గోవిందరాజు స్వామి అలంకరణలో ఉభయ దేవేరులతో పలు అభిషేకాలు, వేద పారాయణం నిర్వహించారు. అనంతరం స్వామివారిని అందంగా అలంకరించి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయాన్ని రకరకాల పుష్ప జాతులతో అలంకరించారు. స్వామిని చూసిన భక్తులు పులకించిపోయారు.

**ఘనంగా వైశాఖ పౌర్ణమి:**

సింహాచలం ఆలయంలో వైశాఖ పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొల్పి ప్రాతఃకాల పూజలు జరిపారు. సుగంధ ద్రవ్యాలు మిళితం చేసిన 3 మణుగుల (సుమారు 125 కిలోలు) శ్రీ గంధాన్ని స్వామికి సమర్పించారు. ఆలయ ఆస్థాన మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి పంచామృత స్నపన తిరుమంజన సేవలు జరిపించారు. ఒడిశా, ఉత్తరాంధ్ర, కోస్తా తీర ప్రాంతాలకు చెందిన గ్రామీణ భక్తులు పెద్ద సంఖ్యలో అప్పన్న స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం మండలం, ధర్మలక్ష్మీపురం గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సోమవారం నాడు ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువకులు తరచూ క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడాలని, వ్యాయామం చేయాలని సూచించారు. గెలుపు, ఓటమిలు సహజమని అందరు కూడా సోదరభావంతో మెలగాలని అన్నారు. ఆటలతో పాటు బాగా చదువుకుని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ఇరు జట్లు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు ఎమ్మెల్యే రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రదీప్, శంకర్, లోవరాజు, దుర్గారావు, నీలకంఠాపురం సబ్ ఇన్స్పెక్టర్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధే ప్రభుత్వధ్యేయం



పాతపట్నం (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధే చేయడమే ప్రభుత్వధ్యేయమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడిగోవిందరావు తెలిపారు. గత ఆదివారం చింతలబడవంజలో టీడీపీనాయకుడు చింతాడ శ్రీనివాసరావు అనారోగ్యంతో బాధ పడుతుండడంతో పరామర్శించారు. ఈసందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీటిసౌకర్యం కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకుగురయ్యారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మనోహర్‌నాయుడు, కె.చిరంజీవి, నాయకులు వి.గోవిందరావు, కె.కృష్ణ మాచారి, పోలినాయుడు, వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## కన్వీనర్ల ఎంపికకు సహకరించండి



కురుపాం (చైతన్యరథం): పార్టీ బలోపేతంలో మండల కన్వీనర్లదే కీలక పాత్ర అని, వారి ఎంపిక విషయంలో అందరూ ఏకాభిప్రాయం ఇవ్వాలని టీడీపీ కురుపాం నియోజకవర్గ పరిశీలకుడు ఆరేటి మహేష్, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీరేశ్ చంద్రదేవ్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం మహేష్ అధ్యక్షత న మండల స్థాయి టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా మండలం నుంచి కన్వీనర్ కావాలనే ఆశావాహుల్లో పల్ల రాంబాబు, గురాన శ్రీరామ్మూర్తి, లచ్చిపతుల తాతబాబు, జోగి భుజంగరావు, దాసరి రామారావులు తమ ఆసక్తిని వివరించారు. అయి తే దీనిపై ఇప్పటివరకు కన్వీనర్‌గా కొనసాగుతున్న పల్ల రాంబాబు మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేనప్పుడు తనను కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ బలోపే తానికి ఆదేశిస్తున్నారని, అధికారంలోకి రాగానే తనను పక్క పెట్టే పరిస్థితి చాలా బాధపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీరేశ్ చంద్రదేవ్ మాట్లాడుతూ అధిష్ఠానం నిర్ణయమే ప్రతిఒక్కరూ శిరోధార్యంగా భావించి నడుచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరకు పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఎం.సత్యంనాయుడు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్కనే వంశధార... అయినా తప్పని నీటి తిప్పలు



శ్రీకాకుళం జిల్లాలోని ఎల్‌ఎన్‌పేట మండలంలో 15 కిలోమీటర్ల పొడవునా వంశధార నదీ ప్రాంతం ఉంది. కానీ అక్కడి ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లాలోని ఎల్‌ఎన్‌పేట, మిరియాపల్లి, వాడవలస మీదుగా దబ్బపాడు గ్రామానికి మెగా రక్షిత నీటి పథకం పైపులైన్లు వేశారు. కానీ గ్రామానికి చివరన ఉన్న ఓ కుళాయి నుంచి 10 - 30 బిందెల నీరు వస్తుండటంతో వారు తమ గ్రామానికి సమీపంలోని వాడవలసకు వెళ్లి తెచ్చుకుంటున్నారు.

**చెలమలే ఆధారం:** గతేడాది అక్టోబరు నుంచి వర్షాలు సరిగా పడకపోవడంతో వంశధార నది ఎండిపోయింది. వచ్చిన కొద్ది నీరు శ్రీముఖలింగం వైపు ప్రవహిస్తోంది. ఇసుకలో అంత దూరం నడవలేక నదీ గర్భంలో చెలమలు తవ్వి నీళ్లు తెచ్చుకుంటున్నారు. నది చెంతనే ఉన్నా తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నదిలో బోరు ఏర్పాటు చేసినా మోటారు లేకపోవడంతో రక్షిత నీటి పథకం ఉన్నా తమకు ఎలాంటి ఉపయోగం లేదని వారు వాపోతున్నారు.

**ఇసుక అక్రమ తవ్వకాలే దీనికి కారణం:** హిరమండలం మేజర్ పంచాయతీలో వేసవి ప్రారంభం నుంచే తాగునీటి ఎద్దడి నెలకొంది. పాత హిరమండలం, శుభలయ కాలనీ, మూలి, ఎస్సీ వీధుల్లో ఒకటి, రెండు బిందెలే నీరు సరఫరా అవుతోంది. వంశధార చెంతన ఉన్నప్పటికీ భూగర్భ జలాలు అడుగంటడంతో రక్షిత నీటి పథకాల బోర్ల నుంచి నీరు అందడం లేదు. గొట్టా బ్యారేజీ దిగువన ఇసుక అక్రమ తవ్వకాలే దీనికి కారణమని గ్రామస్థులు చెబుతున్నారు. ఓ పరిశ్రమ ద్రవరూప ఉత్పత్తులకు భారీగా నీరు వినియోగిస్తున్నట్లు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు.

**చర్యలు తీసుకుంటున్నాం:** దబ్బపాడుకు ప్రత్యేకంగా పైపులైన్ వేయడానికి రూ.5 లక్షలతో ప్రతిపాదనలు పంపామని పాతపట్నం గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈఈ అప్పలనాయుడు చెప్పన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని హిరమండలంలో కోరాడ కాలనీ వద్ద కొత్తగా బోరు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

# యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి లక్ష్యం

విజయనగరం (చైతన్యరథం): రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గజపతినగరం బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను మంత్రి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ధ్రువపత్రాలను మంత్రి అందించారు. పదో తరగతిలో అధ్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను ఆయన ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. "ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందుకోసమే మెగా జాబ్ మేళాలను ఏర్పాటు చేస్తున్నాం. యువత నైపుణ్యాలను పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఇంటికో వ్యాపారవేత్తను తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో భారీ స్థాయిలో ఐటీ పరిశ్రమలను నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మొదట్లో తక్కువ జీతమైనా సరే.. వచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని అనుభవాన్ని సంపాదించాలి. అనుభవం వస్తే మంచి జీతాన్ని డిమాండ్ చేసే అవకాశం కలుగుతుంది" అని అన్నారు.



# గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు కృషి

పలాస (చైతన్యరథం): గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. ఆదివారం మందస మండలంలోని లింబుగాంలో మూడు సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారులే పల్లెలకు అభివృద్ధి సూ చికలని తెలిపారు. ఐదేళ్లుగా రహదారులకునోచుకోని గ్రామాల్లో తమ ప్రభుత్వం అభివృద్ధి బాటలు వేస్తోందని తెలిపారు. అనంతరం కమలా పురం గ్రామానికి వెళ్లే రహదారి రైల్వే భాగంలో ఉండడంతో గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీకే నాయుడు, బావన దుర్యోధన, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, మండల లచ్చయ్య, బమ్మిడి కర్రయ్య, పొట్టి మోహనరావు, రామారావు, బొంగు దామోదరం పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భావన్నారాయణ స్వామి కళ్యాణం మహోత్సవం..



- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి దంపతులు
- స్వామివారి కళ్యాణ మహోత్సవానికి తరలివచ్చిన భక్తజనం

వినుకొండ (చైతన్యరథం): ఈపూరు మండలం ఇనివెళ్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భవన్నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఇనుమెళ్ళ తిరుణాల సందర్భంగా భవన్నారాయణ స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వేకువ జామునుండి శ్రీవారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి. ఆంజనేయులు, లీలావతి దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తిరునాళ్ల మహోత్సవానికి చుట్టుప్రక్కల గ్రామాలతో పాటు, పరిసర ప్రాంతాలు, దూర ప్రాంతాల నుండి నుండి వేలాదిగా భక్తజనం విశేష సంఖ్యలో తరలివచ్చారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు స్వగ్రామమైన ఇనుమెళ్ళ భవన్నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం, తిరుణాల ఉత్సవ కార్యక్రమాలు చీఫ్ విప్ జీవి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని చీఫ్ విప్ జీవి దంపతులు ప్రారంభించి భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ప్రజలంతా పాడిపంటలతో, సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ చీఫ్ విప్ జీవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

# విధేయతకు పట్టం కట్టిన పార్టీ

- కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్‌గా ఈశ్వర్



పటమట (చైతన్యరథం): విజయవాడ తూర్పు నియోజకవర్గానికి చెందిన పేరేపి ఈశ్వర్ను రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, తూర్పు నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. గతంలో విజయవాడ అర్బన్ బీసీ విభాగం అధ్యక్షుడిగా, 13వ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2009 నుంచి తెదేపాలో ఉన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్య అనుచరుడిగా, పార్టీకి విధేయుడిగా ఉండడం వల్లే ఈ పదవి వరించింది. మరోవైపు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం కలిసొచ్చింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ పార్టీకి అంకితభావం, ఎమ్మెల్యే రామ్మోహన్ ఆశీస్సుల వల్లే తనకు పదవి లభించిందన్నారు. ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానని తెలిపారు. కుమ్మరి శాలివాహనుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

# సైనిక కుటుంబాలకు పన్ను మినహాయింపు

- స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. గ్రామ పంచాయతీ పరిధిలో భారత రక్షణ దళాలకు చెందిన సిబ్బంది నివాస గృహాలకు ఆస్తి పన్ను మినహాయింపు కల్పించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. సైనికుల వీరోచిత సేవలను గౌరవిస్తూ, వారి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నారు. ఇప్పటి వరకు, సరిహద్దుల్లో సేవలు అందిస్తున్న లేదా రిటైర్డ్ సైనికులకు మాత్రమే ఈ పన్ను మినహాయింపు వర్తించేది. అయితే, డిప్యూటీ సీఎం తీసుకున్న తాజా నిర్ణయంతో, సైనికులు ఎక్కడ సేవలందించినా, వారి జీవిత భాగస్వామి నివసించే లేదా కలిసికట్టుగా ఉంచుకున్న ఒక్క ఇల్లు ఈ మినహాయింపుకు అర్హత పొందుతుంది. అంటే, సైనికుడి సేవలు ప్రపంచంలోని ఏ ప్రాంతంలో ఉన్నా, ఆయన కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే, ఆ గృహానికి పన్ను మినహాయింపు లభిస్తుంది. సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ సిఫార్సు మేరకు, ఈ నిర్ణయం తీసుకున్నట్టు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. "సైనిక కుటుంబాలకు మేము అండగా నిలవాలి. వారు దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్నారు. కనీసం వారి గృహాలకు ఆస్తి పన్ను మినహాయింపుతో వారిపై ఆర్థిక భారం తగ్గిద్దాం" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లోని సైనిక కుటుంబాలకు పెద్ద ఉపశమనం కలిగించనుంది. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు, సైనికుల వీరోచిత సేవలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవ సూచిక. ఈ చర్య ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సైనికుల పట్ల గౌరవ భావాన్ని మరింత బలపరిచింది. ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు సైనిక కుటుంబాల పట్ల గౌరవం ఎలా చూపాలో ఒక మంచి ఉదాహరణగా నిలిచింది.

# టీడీపీలో చేరిన విజయవాడకు చెందిన 215 మంది

- పార్టీ జెండా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): ప్రతీ కార్యకర్తను నాయకుడిని చేసే బాధ్యత తీసుకుంటానని ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 27వ డివిజన్‌లో దుర్గాపురం సాంబమూర్తి రోడ్డులోని రజక కల్యాణమండపంలో గత ఆదివారం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు 215మంది బొండా ఉమా సమక్షంలో టీడీపీలో చేరారు. 27వ డివిజన్‌లో టీడీపీకి బలమైన నాయకత్వం ఉందని, డివిజన్‌లోని గులాబితోట వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, రాధా–రంగామిత్రమండలి నాయకులు, అభిమానులు, రజక కమిటీ నాయకులు, కాపు, ఎస్‌సి, బీసీ నాయకులు పెద్దెత్తున పార్టీలో చేరడంతో మిగిలిన రాజకీయపార్టీల దుకాణాలు ఖాళీ అయినట్టేనని ఉమా అన్నారు. టీడీపీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తలు, నాయకులు క్రమశిణతో పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలని ఆయన సూచించారు.

## తిరువూరు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం : ఎంపి కేశినేని శివనాథ్

◆తిరుపూరు పబ్లిక్ గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్, కలెక్టర్ లక్ష్మీ శా



తిరువూరు (చైతన్యరథం): ప్రభుత్వ అధికారులతో కలిసి తిరువూరు సమిష్టి అభివృద్ధి కలిసి కృషి చేస్తామని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. సోమవారం తిరువూరులోని ఆర్యవైశ్యకళ్యాణ మండపంలో జరిగిన తిరువూరు డివిజన్ స్థాయి ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశా, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఏపి స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్తు, ఆర్.డి.వో కె.మాధురితో కలిసి ఎంపికేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తిరువూరు నుంచి విజయవాడకి వచ్చి అర్జీలు ఇచ్చేందుకుప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు ఇక్కడ పబ్లిక్ గ్రీవెన్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన జిల్లా అధికారులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ పబ్లిక్ గ్రీవెన్స్‌లో మొత్తం 278 అర్జీలు వచ్చాయని, రెవెన్యూ విభాగానికి సంబంధించి 104 అర్జీలు వచ్చాయన్నారు. వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆర్.డి.వో మాధురిని ఆదేశించారు. ఎమ్మార్వోలు, మండల అధికారుల దగ్గర కొంత సమస్య వుందని ఆ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని కలెక్టర్ లక్ష్మీశాను కోరారు. ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు నియోజకవర్గం ఒక ప్రత్యేక నియోజకవర్గమని,. జిల్లాకు మారుమూలన వున్న తిరువూరు నియోజకవర్గం అభివృద్ధిని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని కలెక్టర్ లక్ష్మీశాతో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు.. ఈ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గ ప్రజలు ఎక్కువ వున్నారు వారి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వాధికారులు సహకరించాలన్నారు. లెదర్ పరిశ్రమ తీసుకురావటానికి 150 ఎకరాలు స్థలం చూపించే విషయంలో ప్రభుత్వ అధికారులు జాప్యం చేశారన్నారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో పరిశ్రమల స్థాపనకు 2 వేల ఎకరాల భూమి ఎంపిక జరిగిందన్నారు.. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్దామన్నారు.

## కష్టపడి పనిచేసే వారికే పార్టీలో గుర్తింపు



పెదకూరపాడు (చైతన్యరథం): పార్టీకి అంకిత భావంతో పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం అభినందనీయమని పెదకూరపాడు టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వెల్లడించారు. తెలుగుదేశంపార్టీకి నిబద్ధతతో, విశ్వాసంతో, సేవా దృక్పథంతో కృషిచేసిన వారికి నామినేటెడ్ పదవుల రూపంలో గౌరవం లభించటం హర్షణీయమన్నారు. సోమవారం నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... కష్టకాలంలో పార్టీ వెంటే నిలబడి, ప్రజల్లో తెలుగుదేశం ఆశయాలను ముందుకు తీసుకెళ్లినవారికి సముచిత స్థానం కల్పించిన తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. నామినేటెడ్ పదవులలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తూ 22 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించడం సంతోషకరమన్నారు. నామినేటెడ్ పదవులు కష్టపడిన వారి నిస్వార్థ సేవలకు పార్టీ ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందిన ప్రతి ఒక్కరికి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## వెనుకబడిన పల్నాడు జిల్లాను అభివృద్ధి చేయండి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి... ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి
- మాచర్లలో టీడీపీ ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక



మాచర్ల (చైతన్యరథం): వెనుకబడిన పల్నాడుకి జీవం పోయాలంటే అధికారుల పాత్ర కీలకమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం పట్టణంలోని వివిఎన్ గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నియోజకవరంలోని ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి వారి సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని పేర్కొన్నారు.

**రెవెన్యూ అధికారులు, పోలీసులు నిర్లక్ష్యం వీడాలి!**

మాచర్ల నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై, ప్రభుత్వ, ప్రైవేటు భూములను కాజేశారని ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి ఆరోపించారు. అధికారులు అవినీతికి ఎందరో భూ యజమానులు రోడ్డున పడ్డారని ఆవేదన చెందారు. అక్రమార్కులు ఆన్ లైన్ పేర్లు మార్పు చేసి.. భూ యజమానుల ప్రమేయం లేకుండా బ్యాంకుల ద్వారా లక్షల రూపాయలు రుణాలు పొందారన్నారు. పోలీసులు కూడా కొన్ని కీలక కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ట్రాన్స్ ఫార్మర్లు దొంగలిస్తే.., ఇంతవరకు వాటిని రికవరీ చేయడంలో అలసత్వం వహిస్తున్నారని చెప్పారు. అలానే మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు భూములు, స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయని చెప్పుకొచ్చారు. వాటిపై దృష్టి సారిస్తే చాలా మేరకు ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయి అని ఆయన అధికారులను ఉద్దేశించి ప్రస్తావించారు.

**సమస్యలన్నీ సజీవంగానే ఉన్నాయి.. నిధులివ్వండి ..!**

నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో భూ అక్రమణలు, నకిలీ భూ పత్రాలతో రుణాలు, నివేశ స్థలాలు ఇళ్ల కబ్జా వంటివి పెద్దఎత్తున జరిగాయని, ఆ సమస్యలు అన్ని నేటికీ సజీవంగా ఉన్నాయని ఎమ్మెల్యే జూలకంటి వాపోయారు. అధికారులు ప్రజా సమస్యలపై స్పందించకపోవడం వలనే.. ప్రజలు నన్ను వెతుక్కుంటూ వస్తున్నారని చెప్పారు. అధికారులు గ్రౌండ్ లెవల్ సమస్యలు పరిష్కరిస్తే... ప్రజా ప్రతినిధులకు వారి గోడు విన్నవించుకోవాల్సిన పరిస్థితి ఉండదని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అలానే నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో రేషన్ బియ్యం సరిగా అందడం లేదని, సివిల్ సప్లై అధికారుల దీనిపై దృష్టి సారించాలని సూచించారు. అంతేకాక వెనుకబడిన పల్నాడుకు అందించాల్సిన నిధులు, సబ్సిడీలను వెంటనే అందేలా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చొరవ చూపాలని కోరారు.

**వెల్లువెత్తిన ప్రజా సమస్యలు ..**

మాచర్ల నియోజకవర్గం పరిధిలో కారంపూడి, దుర్గి, మాచర్ల రూరల్, వెల్దుర్తి, రెంటచింతల మండలాల నుంచి ప్రజా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గత ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు, కబ్జాలు, సామాజిక పింఛన్లు, రైతాంగ సమస్యలు వంటి అధిక మొత్తంలో ఫిర్యాదులు అధికారులకు అందాయి. మండలాలు వారిగా చూసుకుంటే కారంపూడి- 12, దుర్గి - 65, రెంటచింతల - 25, వెల్దుర్తి - 87, మాచర్ల రూరల్ -111, మాచర్ల మున్సిపాలిటీ -152 కాగా.. మొత్తం - 452 ఫిర్యాదులు ప్రజలు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళీ కృష్ణ, ఆర్డీవో మురళీ, డీఎఫ్ వో కృష్ణప్రియ, డి. ఎం హెచ్ ఒ రవి, ఇతర శాఖల పాల్గొన్నారు.

## ఇది నా ఊరు... నా బాధ్యత

- ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఖరీఫ్, రబీ రెండు సీజన్లకు రూ.12,000 కోట్ల నగదు రైతు ఖాతాల్లో జమ
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి (చైతన్యరథం): పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తన రాజకీయ, అధికారిక కార్యక్రమాలతో ఎంత బిజీగా ఉన్నా, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులతో కలిసి మంత్రి నాదెండ్ల గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యలపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వారి సమస్యలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. "ఇది నా ఊరు... ఇది నా బాధ్యత" అంటూ, ప్రతి సమస్యను శ్రద్ధగా విని, పరిష్కారం కోసం తగిన సూచనలు చేశారు. సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొల్లిపర మండలానికి చెందిన సిమ్లా నాయక్, దేవి బాయ్ దంపతులు మంత్రిని కలిసి తమకు నూతన రైస్ కార్డు మంజూరు చేయాలని మంత్రిని కోరగా.. సానుకూలంగా స్పందించిన మంత్రి కార్డు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. 2004 నుంచి 2014 తను పనిచేసిన కాలంలో సమస్యల పరిష్కారానికి కోసం కృషి చేసిన సందర్భాన్ని ఈ ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో ప్రజా సమస్యలను 21 రోజులు కాదు 18 రోజుల్లోనే సమస్యను పరిష్కరించిన సందర్భాలను గుర్తు చేశారు. అదేవిధంగా ప్రజల ఇంటి వద్దకు అధికారులు వచ్చి వ్యవసాయ యంత్రాలు, ఇళ్ల పట్టాలు, గృహ రుణాలు, పింఛన్లు అనేక సమస్యలకు పరిష్కారం చేసి చూపించిన విషయాన్ని వివరించారు. దాదాపు 10 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనేక సంస్కరణ తీసుకొచ్చారన్నారు. కొల్లిపర మండలంలో రెవెన్యూ విభాగం అధికారులతో మాట్లాడినప్పుడు ల్యాండ్ సర్వే విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు... వారం రోజులలో ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా గృహ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న వారందరికీ వచ్చే నెలలోపే పొజిషన్ సర్టిఫికెట్లు(పిసిలు) జారీ చేస్తామని తెలిపారు. తెనాలి నియోజకవర్గంలో ఎక్కువ ప్రాంతాల్లో డొంక రోడ్ల విస్తరణ సమస్య ఉందని... ఈ సంవత్సరం ఈ వేసవి కాలంలో ఎక్కువ మంది రైతులకు ఉపయోగపడే విధంగా 10 కోట్ల రూపాయలతో డొంక రోడ్ల నిర్మాణం ప్రతి గ్రామంలో అభివృద్ధి జరగాలన్నారు. కొల్లిపర మండలంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు... అదేవిధంగా పారిశుద్ధ్యం, రహదారులపై ఆక్రమణ విషయంలో పౌరులు బాధ్యత తీసుకోవాలన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా రైతుకు మద్దతు ధర ఇవ్వాలని ఖరీఫ్, రబీ రెండూ సీజన్లు కలిపి రైతు ఖాతాలో 12 వేల కోట్ల రూపాయల నగదు జమ చేయడం జరిగిందన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అపూర్వ స్పందన-213 అర్జీల స్వీకరణ**

గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. పెద్దఎత్తున బాధితులు తమ సమస్యలను మంత్రికి విన్నవించుకున్నారు. ఉదయం నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా దాదాపు 213 అర్జీలను మంత్రి స్వీకరించారు... ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా పరిశీలించిన మంత్రి, వారం రోజుల్లోపు వీటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న అమాత్యులు



మచిలీపట్నం (చైతన్యరథం): తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం (వేంకటేశ్వర స్వామిని ఏపీ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, అలాగే ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వేరువేరుగా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి నైవేద్య విరామ సమయంలో స్వామి ఆశీస్సులు అందుకున్న వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు స్వామి వారి శేష వస్త్రం తో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

### నెల్లూరు రూరల్ కార్యాలయంలో

# ఘనంగా టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా పుట్టినరోజు వేడుకలు

నెల్లూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోనే 175 నియోజకవర్గాలలో అత్యధిక మెజారిటీతో గాజువాక



## ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరులు

నియోజకవర్గం నుండి గెలుపొందారంటే ప్రజలతో ఏవిధంగా మమేకమయ్యారో, అందుబాటులో ఉన్నారో తెలుస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా సమర్థత గల వ్యక్తిని నియమించడం చాలా సంతోషం, బూత్ ఇంచార్జి నుండి ప్రతి నాయకునితో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పక్షాన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకుపోతున్న వ్యక్తి పల్లా శ్రీనివాస్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జులు, డివిజన్ కార్పొరేటర్లు, టీడీపీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కళాశాల ప్రారంభోత్సవం

## పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ఒంగోలు, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిపాడు మండలంలోని ఏడుగుండ్ల పాడులో సోమవారం శ్రీ హర్షిని మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లాలోని శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్‌లతో కలిసి పాల్గొన్న రాష్ట్ర మారీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## వ్యవసాయ పరికరాలు పంపిణీ, పైడేరు కెనాల్‌పై బ్రిడ్జ్ నిర్మాణానికి కృషి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు మారుమూల గ్రామాలకు చేరవేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాపత్రయ పడుతుంటారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి వ్యాఖ్యానించారు. బుచ్చిరెడ్డి పాళెం మండలం రెడ్డిపాళెం గ్రామంలో 10 లక్షల 60 వేలు వెచ్చించి వేసిన రెండు సీసీ రోడ్లకు ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై పవర్ స్ప్రేయర్స్ తదితర వ్యవసాయ ఉపకరణాలను ఆమె అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం పెన్షన్ తీసుకుంటూ



భర్త చనిపోయినట్లయితే ఆ భర్త పెన్షన్ వెంటనే భార్యకు స్పౌజ్ ఆప్షన్ అయ్యిందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు లేని వారు రేషన్ కార్డుల కోసం సమీప సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైయిన్లు లాంటి అభివృద్ధి పనులు జరిగాయంటే 2014 - 19 మధ్య టీడీపీ పాలనలో జరిగినవే తప్ప గత ఐదేళ్లల్లో ఏ ఊర్లో కూడా తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. స్థానిక సమస్యలపై ఆమె వినతి పత్రాలు స్వీకరిస్తూ రెడ్డిపాళెంలో గ్రామంలో తాగునీటి పైప్ లైన్ తరచూ లీకులు కావడం, ప్రెషర్ ఎక్కువైనప్పుడు పైపులు పగిలి పోయి నీటి సరఫరాకు అంతరాయం కలిగే సమస్యను గ్రామీణ తాగునీటి సరఫరా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రీ సర్వేలో జరిగిన అవకతవకలను రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానన్నారు. రెడ్డిపాళెం సమీపంలో శిథిలావస్థకు చేరిన పైడేరు కెనాల్‌పై గల బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి ఆమె హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మండల తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీహరి, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి, బుచ్చి టిడిపి రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, సీనియర్ టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు సుబ్బారెడ్డి, పెంచల్ రెడ్డి, వెంకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు వింటూ.... వినతులు స్వీకరిస్తూ

## కలెక్టరేట్‌లో అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల కష్టాలు వింటూ.... వినతులు స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మంత్రివర్యుల సమావేశం పూర్తయిన తర్వాత జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జులను మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులు సమర్పించిన ఆర్జీలను మంత్రి ఓపికగా విని వాటి పరిష్కారానికి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మాలేపాటికి టీడీపీ శ్రేణుల శుభాకాంక్షలు

దగదర్తి, (చైతన్యరథం): మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడును సోమవారం దగదర్తి గ్రామంలో మండలంలోని ఆయా పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాలేపాటి వంశాభిమానులు కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడుకు ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా పదవి వచ్చినందుకు పలువురు ఆనందాన్ని వెల్లిబుచ్చారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం పేదలకు మంజూరు చేస్తున్న రేషన్ కార్డులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, తెలుగుదేశం పార్టీ చేస్తున్న మంచి కార్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మాలేపాటి రవీంద్రనాయుడు పిలుపునిచ్చారు.



# తంబళ్ళపల్లెలో పల్లా పుట్టిన రోజు వేడుకలు

ములకల చెరువు, చైతన్యరథం): రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు పుట్టిన రోజు వేడుకలు ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జయచంద్రారెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉండే పల్లా శ్రీనివాస్‌రావు, పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.




# పొగాకు రైతులను ఆదుకుని, తాగునీటి సమస్య పరిష్కరించాలి

## మంత్రులు ఆనం, డోలా, కలెక్టరు కోరిన డాక్టర్ గొట్టిపాటి

ఒంగోలు, (చైతన్యరథం): జిల్లా అభివృద్ధి సలహా సంఘం సోమవారం సమావేశం జరిగింది. సమావేశంలో ముందుగా అమరజవాన్ మురళీకి సంతాపం తెలిపారు. తరువాత అజెండా ప్రకారం సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి దర్శి నియోజకవర్గంలో సమస్యలను తో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. దర్శి నియోజకవర్గంలో పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక కొనేనాదులు లేక ఇబ్బందులు గురవుతున్నారని ఆమె వివరించారు. బ్యారన్ పొగాకు వైట్ పల్లి పొగాకు, సిరి పొగాకు దాదాపు దర్శి నియోజకవర్గంలో 30 వేల ఎకరాల్లో రైతులు సాగు చేశారని కొనేవారు లేక దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఇబ్బందులు గురవుతున్నారన్నారు. పొగాకు వేలం కేంద్రాలు వెల్లంపల్లి, పొదిలి, కనిగిరి ప్రాంతాల్లో తీసుకువెళ్లిన పొగాకు వెనక్కు పంపి రైతులను ఆవేదనకు గురి చేస్తున్నారన్నారు. 25 వేల వరకు గిట్టుబాటు ధర ఇస్తేనే రైతులకు



నష్టం లేకుండా ఉంటుందని 20వేల కూడా కొనలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వైట్ పల్లి ఐటీసీ జీపీఏలు చేయడం లేదని వివరించారు. ఈ వేసవిలో తాగునీటి సమస్య నివారించేందుకు నీటి సరఫరా ట్యాంకర్లను పెంచాలని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ శాఖకు అవసరమైన నిధులు మంజూరు చేయాలన్నారు. పొట్లపాడు, దొనకొండ, కురిచేడు ప్రాంతాలకు వాటర్ ట్యాంకులను పెంచాల్సి ఉందన్నారు. దర్శిపట్నంలో గత వైసిపి ప్రభుత్వం లో ఇచ్చిన జగనన్న కాలనీలు నిరుపయోగంగా ఉన్నాయని మూడు కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల లబ్ధిదారులు ఎవరు ఆసక్తి చూపడం లేదన్నారు ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని కోరారు. సంబంధిత సమస్యలపై జిల్లా కలెక్టర్ గారికి కూడా డాక్టర్ లక్ష్మి గారు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా మంత్రులు, ఇన్చార్జి మంత్రి, కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

# తన తండ్రి పేరుపెట్టిన కాలనీని పట్టించుకోని జగన్‌రెడ్డి

**తాగునీటి సమస్యతో కాలనీవాసుల సతమతం, ఆర్జీ ఇచ్చి వాపోయిన బాధితులు, శాశ్వత పరిష్కారం చూపుతానని మంత్రి సవిత హామీ**

పెనుకొండ, (చైతన్యరథం): పెనుకొండ పట్టణంలోని వైయస్సార్ కాలనీ నందు తాగునీటి సమస్య ఉందని సమస్యను పరిష్కరించాలని మంత్రి సవితమ్మకు క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సవిత దృష్టికి తీసుకొని రాగా వారి సమస్యలను విని త్వరలో వాటన్నిటికీ శాశ్వత పరిష్కారం



చూపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తన తండ్రి పేరు మీద వైఎస్ఆర్ కాలనీ అని పేరు పెట్టిన జగన్మోహన్ రెడ్డి కనీసం ఆ కాలనీలో సమస్యలు పట్టించుకోలేదని మంత్రి తెలిపారు. వైసీపీలో పెనుకొండ నియోజకవర్గానికి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వలసపక్షులు వస్తుంటారు పోతుంటారని దోచుకుని దాచుకొని వెళ్తుంటారని మంత్రి సవితతెలిపారు. వైయస్సార్ కాలనీ ని ఇంకా మున్సిపాలిటీ పరిధిలో లేదని, కాలనీవాసులకు తాగునీటి పరిష్కారం చూపుతామని ఎన్నికల హామీలో భాగంగా యువ అధినేత నారా లోకేష్ ఇంటింటికీ తాగునీటి సరఫరా చేస్తామని, హామీ ఇచ్చారని దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా కాలనీలో ఇతర సమస్యలన్నీ కూడా పరిష్కారం చేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ పట్టణ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా జీవితంలో పల్లా నిబద్ధత అందరికీ ఆదర్శం

**టీడీపీ ఏపీ అధ్యక్షుడి జన్మదిన వేడుకల్లో మంత్రి సవిత**

పెనుకొండ, (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా మంత్రి సవితమ్మ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పల్లా శ్రీనివాస్ ప్రజా జీవితంలో నిబద్ధత ఎందరికో ఆదర్శనీయం. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆనాటి ఆరాచక ప్రభుత్వంపై ఆయన చేసిన పోరాటం అద్వితీయమన్నారు. పార్టీ అధ్యక్షునిగా ఆయన సేవలు అసామాన్యమన్నారు. రాజకీయ జీవితం ఎందరికో మార్గదర్శకం అని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో శత వసంతాల పాటు ఆనందంగా జీవించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వచ్చాకే గ్రామాల్లో అభివృద్ధి

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రామగిరి మండలంలో రూ.2కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

రాప్తాడు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చాకే గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలో ఆమె సోమవారం 2 కోట్ల రూపాయలతో నిర్మించిన పలు నిర్మాణాలను ప్రారంభించారు. ముందుగా గంగంపల్లి తండాలో 50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. గంగంపల్లి నుంచి దుర్గమ్మ దేవస్థానం వరకు కోటి నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో 50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. నసనకోట పంచాయతీ పరిధిలో కొలువైన దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పూర్తవుతున్నాయన్నారు. గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీల సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో శంకుస్థాపన చేసిన పనులు కూడా ముందుకు కదలలేదని విమర్శలు చేశారు. నసనకోట దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు చాలా ఏళ్ల తర్వాత జరుగుతుండటంతో గ్రామస్తుల కోరిక మేరకు అక్కడ కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఉత్సవాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు.





# జూనియర్ కళాశాలకు భూమిపూజ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా**

బీమఠం, (చైతన్యరథం): బ్రహ్మంగారి మఠంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కోటి 32లక్షల రూపాయలతో నిర్మిస్తున్న జూనియర్ కాలేజీకి భూమిపూజ జరిగింది. కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ సిబ్బంది పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి, త్వరగతిన పరిష్కరించమని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# మెరుగైన వైద్యసేవలందించండి

**అపర్ణ హాస్పిటల్‌ను సందర్శించిన మంత్రి మండిపల్లి**

రాయచోటి, (చైతన్యరథం):రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణవీధిలో నూతనంగా నిర్మించిన అపర్ణ హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అపర్ణ హాస్పిటల్ నిర్వాహకులు పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి అపర్ణ హాస్పిటల్ నిర్వాహకులు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా పుట్టినరోజు సందర్భంగా**

# తిరుపతి బీసీ యాదవ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు

తిరుపతి, (చైతన్యరథం): అలిపిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల దగ్గర తిరుపతి నాయకులతో కలిసి కొబ్బరి కాయలు కొట్టి, భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహ యాదవ్ తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్సు కార్పొరేషన్ డైరెక్టర్ ఊక విజయ్ కుమార్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ చైర్మన్ రుద్రకోటి సదాశివం, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మన్యం శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి బి జి కృష్ణ యాదవ్, ఆనంద్ యాదవ్, తిరుపతి జిల్లా కార్యదర్శి రవి శంకర్ యాదవ్, టీడీపీ పార్లమెంట్ సెక్రెటరీ యశ్వంత్ రెడ్డి, సీనియర్ నాయకులు హేమంత్ యాదవ్, జై రామ్ యాదవ్, భరణి యాదవ్, జగన్నాథం, రామారావు, ఆముదాల తులసి, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.



# మంత్రి లోకేశ్‌ను విమర్శించే స్థాయి వైసీపీ నేతలకు లేదు

**తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి**

కర్నూలు, (చైతన్యరథం): జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఇటీవల తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌పై రెడ్‌బుక్ గురించి చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తప్పుపట్టారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైసీపీకి 151 స్థానాలిచ్చి ప్రజలు అధికారాన్ని అప్పగిస్తే రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి కొనసాగించినీ అప్రజాస్వామిక, అవినీతి, హింసాయుత పాలన సాగించారన్నారు. ఆ సమయంలో రాష్ట్ర ప్రజల దుర్భర పరిస్థితులను స్వయంగా తెలుసుకొని వారికి ధైర్యాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో నారా లోకేష్ 2023 జనవరి 27వ తేదీ నుంచి యువగళం పేరుతో రాష్ట్రంలోని యువకులకు, రైతులకు, ప్రజానీకానికి బరోసా కల్పించే నిమిత్తం పాదయాత్ర కొనసాగించారన్నారు. వైసీపీ పాలనలో కొంతమంది అధికారులు అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం వారికి ఇష్టం వచ్చినట్లు ప్రజలను హించించారన్నారు. చట్టాన్ని ధిక్కరించి ప్రవర్తించారన్నారు. ప్రజాకంటకులుగా మారిన అధికారుల లిస్టు తయారు చేసుకున్నారని, దానిపై గగ్గోలు చేయాల్సి అవరం లేదన్నారు. రెడ్ బుక్ అంటే ఎందుకంత భయమో చెప్పాలన్నారు. తప్పు చేసిన అధికారులు ఎప్పటికైనా దోషులుగా నిలుస్తారనీ, గతంలో వైఎస్ అధికారంలో ఉండగా తప్పుడు పనులు చేసిన వారు జైలుకెళ్లి వచ్చారని గుర్తు చేశారు. జగన్ హయాంలో పనిచేసిన వారు కూడా ఈ రోజు కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి విడదల రజని అండదండలతోనే ఆమె పీఏ తప్పు చేశరనీ చర్యలకు పూనుకున్న పోలీస్ అధికారుల పట్ల ఆమె ప్రవర్తించిన తీరు వైసీపీ వారికి కనిపించలేదా అని నిలదీశారు. సీఎం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కర్నూలు జిల్లా, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారన్నారు. సాగునీటి పనులకు నిధులు కేటాయించి రైతులకు నీరందించేందుకు పాటుపడుతున్నారన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకా ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు పోలవరం, అమరావతి పునర్నిర్మాణాలను ప్రాధాన్యతా క్రమంలో పెట్టారన్నారు. వైసీపీ హయాంలో మూడు రాజధానులంటూ ప్రజలకు రాజధాని లేకుండా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో ఇప్పటికే సామాజిక పెన్షన్ల పెంపు, దీపం 2, అన్నా క్యాంటీన్లు, డీఎస్సీ నోటిఫికేషన్ వంటి వాటిని ఆచరణలోకి తీసుకొని వచ్చామన్నారు. మరికొన్నింటిని కూడా త్వరలోనే అమలు చేయనున్నామనీ, మీ ప్రభుత్వంలా ప్రజలను ఎక్కడా ఇబ్బందుల పాలు చేయలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వై. నాగేశ్వరరావుయాదవ్, ముత్యాల తిరుపాలు, పి. మనోహరచౌదరి, రాజూయాదవ్, సత్రం రామక్రిష్ణుడు, జేమ్స్, అఖీల్, బజారన్న పాల్గొన్నారు.



# భారత్ పోరాటం ఉగ్రవాదుల పైనే

- **పాక్ నష్టానికి వారే బాధ్యులు**
- **శత్రు దుర్భేద్యంగా మన గగనతల రక్షణ వ్యవస్థలు**
- **శత్రు దాడులను తిప్పికొట్టేందుకు సదా సర్వసన్నద్ధం**
- **రక్షణశాఖ అధికారుల స్పష్టీకరణ**




న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా మే 7న జరిపిన దాడుల్లో పాకిస్థాన్, పీఓకేల్లోని ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు స్పష్టం చేశారు. పాకిస్థాన్‌పై దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌లో మన త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయని రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. వందల కి.మీ దూరంలో ఉన్న శత్రుసేనల విమానాలను దగ్గరకు రాకుండా అడ్డుకున్నట్లు తెలిపారు. అయితే, తమ పోరు ఉగ్రవాదం పైనే అని, అనవసరంగా పాక్ ఆర్మీ ఇందులో జోక్యం చేసుకుందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా తాము దాడులు చేశామని, కానీ పాకిస్థాన్ మిలిటరీ ఆ ఉగ్రవాదులకు సపోర్టు ఇచ్చిందని, దీంతో ఉద్రిక్తతలు ఉదృతమైనట్లు తెలిపారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. తాము కేవలం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మాత్రమే పోరాడినట్లు చెప్పారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్ బేస్‌లపై వాడి దృశ్యాలను ప్రదర్శించారు.

### కిరానా హిల్స్‌ను టార్గెట్ చేయలేదు

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంత మైందని ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.కె.భారతి ఏకే భారతి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పేరిట చేపట్టిన సైనిక చర్యలో భాగంగా పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్ వద్దనున్న అణుస్థావరాన్ని భారత బలగాలు టార్గెట్ చేసినట్టు జరుగుతున్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఇందులో ఎంతమాత్రం నిజం లేదన్నారు. కిరానా హిల్స్‌ను భారత సైన్యం లక్ష్యంగా చేసుకోలేదని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు సోమవారంనాడు నిర్వ హించిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, కిరానా హిల్స్ హౌసెస్‌లో కొన్ని అణ్వాయుధాలు ఉన్నట్టు తమకు తెలియ దని, కిరానా హిల్స్‌లో ఏమున్నప్పటికీ తాము టార్గెట్ చేసిన జాబితాలో మాత్రం అది లేదని వివరించారు. సర్గోధాలోని ముషాఫ్ ఎయిర్‌బేస్‌ను టార్గెట్ చేసినట్టు సైన్యం ప్రకటించడంతో అక్కడికి సమీపంలోని కిరానా హిల్స్‌పైనా సైన్యం దాడి చేసి ఉండొచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కిరానా హిల్స్ వద్ద అణునిల్వలు ఉన్నాయనే ప్రచారం సోషల్ మీడియాలో చోటుచేసుకున్న విషయం తెలిసిందే.

జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలదన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. కరాచీ సమీపంలోని కీలకమైన సైనిక స్థావరం మాలిర్ కంటోన్మెంట్‌పై దాడి అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరాన్ని ధ్వంసం చేశాం. భారత వైమానిక దాడుల్లో పాకిస్థాన్‌లోని సర్గోధా, రహీంయార్ ఖాన్, చక్లాలాలోని నూర్ ఖాన్, సుక్కూర్, భోలారి, జకోబాబాద్ వైమానిక స్థావరాలకు గణనీయంగా నష్టం జరిగిందని ఆధారాలతో సహా ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు.

### ఆ శక్తి పాక్‌కు లేదు

ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. మన గగనతల రక్షణ వ్యవస్థలోని దశలను చూస్తే మీకు ఇంకా బాగా అర్థమవుతుంది. శత్రువులు ఎన్ని హద్దులు దాటి వచ్చినా.. ఈ గ్రిడ్ సిస్టమ్‌లోని ఏదో ఒక లేయర్ వారిని నాశనం చేస్తుంది. మన ఎయిర్ డిఫెన్స్ అంత శక్తిమంతమైనది, విలువైనదని రాజీవ్ ఘాయ్ వెల్లడించారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చిందని.. ఉగ్రవాదులు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ అన్నారు..

### పటిష్ట నిఘాతో తిప్పికొట్టాం

భారత్ వైపు గగనతల దాడులను నౌకాదళం పటిష్ట నిఘాతో తక్షణమే పసిగట్టి తిప్పికొట్టామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామన్నారు. ఫ్లీట్ ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని చెప్పారు. డ్రోన్లు, హైస్పీడ్ మిసైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ ఆడ్వాన్స్‌డ్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు పేర్కొన్నారు. వందల కి.మీ దూరంలో ఉన్న శత్రుసేనల విమానాలను దగ్గరకు రాకుండా అడ్డుకున్నాం. త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయి. మన స్వదేశీ ప్రతిస్పందన దాడి వ్యవస్థ చాలా బలమైంది. సైన్యానికి అండగా నిలిచిన 140 కోట్ల మంది ప్రజలకు దన్యవాదాలు. ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు సైన్యం సర్వసన్నద్ధంగా ఉందని వైస్ అడ్మిరల్ ప్రమోద్ స్పష్టం చేశారు.

## ముగిసిన డీజీఎంవోల హాట్‌లైన్ భేటీ

**- కాల్పుల విరమణ విధివిధానాలపై చర్చలు**

న్యూఢిల్లీ: భారత్– పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరళ్ల (డీజీఎంవో) చర్చలు ముగిశాయి. హాట్ లైన్ ద్వారా జరిగిన ఈ చర్చల్లో భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, పాకిస్థాన్ డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ చౌదరి పాల్గొన్నారు. వాస్తవానికి సోమవారం మధ్యాహ్నం 12 గంటలకే చర్చలు జరగాల్సి ఉండగా.. సాయంత్రానికి వాయిదా పడ్డాయి. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపు, పీవోకే తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్, పాక్ సైన్యం కవ్వింపులు తదితర పరిణామాలతో ఇటీవల ఇరుదేశాల నడుమ ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. సుమారు గంటపాటు కొనసాగిన డీజీఎంవోల భేటీలో కాల్పుల విరమణ విధివిధానాలపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. పలు ప్రతిపాదనలను ఇరు దేశాలు ఈ మీటింగ్ లో పెట్టినట్టు సమాచారం. ఏప్రిల్ 22వతేదీన 26 మందిని పొట్టనబెట్టుకున్న పహల్గాం ఉగ్ర దాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద సంస్థలపై దాడి చేసింది.

## భారత జర్నలిస్టులకు పాక్ గూఢచారుల వల

న్యూఢిల్లీ: భారత్–పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ఇరుదేశాలు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో పాక్ గూడచారులు మాత్రం భారత రహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తమకు తాము భారత్ రక్షణ శాఖ అధికారులుగా పేర్కొంటూ రక్షణ రంగ వార్తలను కవర్ చేసే జర్నలిస్టులకు ఫోన్ చేసి 'ఆపరేషన్ సిందూర్' కు సంబంధించి సైనిక అధికారులు చేసే బ్రీఫింగ్, పాక్ విషయంలో చేసే ప్రణాళికలు మొదలైన సమాచారాన్ని సేకరిస్తున్నారని భారత నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ దాడిలో భారత్‌లోని ఏయే ప్రాంతాల్లో ఎంత నష్టం జరిగిందనే విషయాలపై కూడా వారు ఆరా తీస్తున్నట్లు వెల్లడించాయి. ఇతర జర్నలిస్టులు, పలువురు పౌరులకు కూడా పాక్ గూఢచారుల నుంచి ఫోను కాల్స్ వస్తున్నట్లు సమాచారం. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ నుంచి ఈ కాల్స్ వస్తున్నట్లుగా కనిపిస్తున్నాయని.. కానీ, భారత అధికారులెవరూ అటువంటి కాల్స్ చేయరని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అటువంటి కాల్స్ వస్తే స్పందించకుండా, తమకు సమాచారం ఇవ్వాలని సూచించాయి.



## ఇది యుద్ధాల కాలం కాదు

***అది చివరి అవకాశంగా మాత్రమే ఉండాలి - ఆర్మీ మాజీ చీఫ్ నరవణే వ్యాఖ్య***

పుణె: యుద్ధం అంటే సినిమాల్లో చూపించే విధంగా ఉండదని, ఎంతోమంది ప్రాణత్యాగాలు చేయాల్సి ఉంటుందని భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే అన్నారు. భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అయితే, దీని పై కొంత వ్యతిరేకత ఎదురవుతున్న వేళ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదని, ఎన్నో కుటుంబాలు తమ ప్రియమైన వారిని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. దౌత్యానికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పుణెలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నరవణె.. కాల్పుల విరమణ ఒప్పందంపై మాట్లాడారు. యుద్ధం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే పౌరుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. షెల్లింగ్‌ను చూడగానే చిన్న పిల్లలు సైతం రాత్రి పూట సురక్షిత ప్రాంతాలకు పరిగెత్తాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రియమైన వారిని కోల్పోతే ఆ ఆవేదన తరతరాలను వెంటాడుతుందని ఆర్మీ మాజీ చీఫ్ తెలిపారు. యుద్ధం అనేది బాలీవుడ్ సినిమా కాదు. చాలా తీవ్రమైన అంశం. యుద్ధం అనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా ఉండాలి. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఇది యుద్ధాల శకం కాదని చెప్పారు. తెలివితక్కువ వాళ్ల వల్ల బలవంతంగా యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా.. దాన్ని నివారించేందుకే మనం మొగ్గు చూపాలి. ఇప్పుడు చాలామంది పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్నారు. సైన్యంలో పనిచేసిన వ్యక్తిగా.. యుద్ధానికి వెళ్లేందుకు నేను సిద్ధమే. కానీ, దౌత్యాన్ని తొలి అవకాశంగా ఎంచుకుంటా. చర్చలతోనే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటానని నరవణే స్పష్టం చేశారు.

## జైలు నుండి పరారైన తొమ్మిదేళ్లకు.. ఖలిస్థానీ ఉగ్రవాది కశ్మీర్‌సింగ్ అరెస్ట్



మోతిహరి: తొమ్మిదేళ్ల క్రితం ఆయుధాలతో జైలు నుండి పారిపోయిన ఖలిస్థానీ కీలక ఉగ్రవాది కశ్మీర్ సింగ్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్టు చేశారు. బీహార్‌లో ని మోతిహరి ప్రాంతంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీసుల సహాయంతో ఎన్ఐఏ అధికారులు ఆపరేషన్ చేపట్టి అతడిని పట్టుకున్నారు. పంజాబ్‌లోని లూధియానాకు చెందిన కశ్మీర్ సింగ్‌కు వ్యవస్థీకృత నేరాలు, అక్రమ రవాణా, ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ తెలిపింది. 2016లో పంజాబ్ రాష్ట్రం పాటియాలా సమీపంలోని నభా జైలులో కొందరు ఖలిస్థానీలతో కలిసి ఘర్షణకు దిగి ఆయుధాలతో పాటు కశ్మీర్ సింగ్ పారిపోయాడు. వందల మంది నేరస్థులు పారిపోయిన ఈ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది. ఈ ఘటన జరిగి దాదాపు తొమ్మిదేళ్ల అనంతరం అతడిని ఎన్ఐఏ అధికారులు ఆరెస్టు చేశారు. ఉగ్రవాద కుట్రకు సంబంధించిన కేసులో అతడిపై ఎన్ఐఐఏ అధికారులు దర్యాప్తు చేపట్టారు. జైలు నుంచి పారిపోయిన తర్వాత ఖలిస్థానీ ఉగ్రవాదులు బబ్బర్ ఖల్సా, హర్వీందర్ సింగ్ సందు అలియాస్ రిండాలతో అతడు కలిసి పనిచేశాడు. భారత్ వెలుపల ఉగ్రవా దుల ప్రణాళికలకు కశ్మీర్ సింగ్ సాయం చేశాడు. నేపాల్‌కు చెందిన బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, రెండా నెట్‌వర్క్‌లకు అతడు కీలకంగా వ్యవహరించినట్లు ఎన్ఐఏ గుర్తించింది.

### రూ.10 లక్షల రివార్డు..

కశ్మీర్‌సింగ్‌పై 2022లో ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. బబ్బర్ ఖల్సా, ఖలిస్థానీ లిబరేషన్ ఫోర్స్, ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్ వంటి ఉగ్రవాద సంస్థలతో అతడికి సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తు సంస్థ గుర్తించింది. సరిహద్దు వెంబడి పెద్దసంఖ్యలో ఉగ్రవాదులు, నేరస్థులను, ఆయుధాలు, మందుగుండు సామగ్రి పేలుడు పదార్థాలు, ఐఈడీలను భారత్‌లోకి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. భారత్‌లో దాడులకు కుట్ర పన్నినట్లు తేల్చారు. కశ్మీర్‌సింగ్‌ను ఎన్ఐఏ ప్రకటిత నేరస్థుడిగా పేర్కొని అతడిపై అరెస్టు వారంట్ జారీ చేసింది. అతడికి సంబంధించిన సమాచారం అందిస్తే రూ.10 లక్షల రివార్డును సైతం ప్రకటించింది.

# నమ్మితే నాశనమే

### పాక్‌నుంచి వినిపించే శాంతి.. ఓ యుద్ధవ్యూహం - భారత్‌కు బలోచ్ లిబరేషన్ ఆర్మీ పరోక్ష సూచన




'ఆపరేషన్ సిందూర్' తర్వాత సైనిక ఘర్షణను ఆపేందుకు భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లో వేర్పాటువాద బలోచ్ లిబరేషన్ ఆర్మీ స్పందించింది. పాక్ ఊసరవెల్లి మాటలు నమ్మవద్దని వ్యాఖ్యలు చేసింది. "పాకిస్థాన్ నుంచి వినిపించే శాంతి, కాల్పుల విరమణ, సోదరభావం ప్రవచనాలు కేవలం మోసం. అవి ఒక యుద్ధ వ్యూహం.. తాత్కాలిక ఉపాయం మాత్రమే" అని బలోచ్ పేర్కొంది. ఈనేపథ్యంలో ఆ దేశంతో అప్రమత్తంగా ఉండాలని పరోక్షంగా భారత్‌కు సూచించింది. ఫారిన్ ప్రాక్సీ (విదేశీ మద్దతు ఉన్న) అంటూ వస్తోన్న విమర్శలను తోసిపుచ్చింది. "మేము కీలుబొమ్మలం కాదు. అలాగే మౌనంగా చూస్తూ ఉండిపోము. ఈ ప్రాంతానికి సంబంధించి ప్రస్తుత, భవిష్యత్తు, సైనిక, రాజకీయ వ్యూహాత్మక నిర్మాణంలో మాకు సరైన స్థానం ఉంది. మా పాత్ర గురించి మాకు పూర్తిగా తెలుసు" అని వెల్లడించింది. తనను తాను డైనమిక్, నిర్ణయాత్మక పార్టీగా అభివర్ణించుకుంది.

పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆదాయం పాక్ ఖజానా నింపుతోంది. అయితే, దేశ వ్యవసాయ యోగ్య భూమిలో ఆ రాష్ట్ర వాటా కేవలం 5 శాతం మాత్రమే. అక్కడ కఠినమైన ఎడారి వాతావరణం ఉంటుంది. పేదరికం కూడా ఎక్కువే. జనాభా తక్కువగా ఉండటంతో అభివృద్ధికి దూరమైంది. ఫలితంగా రాజకీయ అనిశ్చితి నెలకొని.. వేర్పాటువాదులు శక్తిమంతమయ్యారు. ప్రత్యేక దేశంగా ఏర్పడాలని ఇక్కడి ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

# కిరానా హిల్స్‌లో పాక్ అణ్వాయుధాలు?

### భారీ సొరంగాలు నిర్మించిందంటూ కథనాలు



'ఆపరేషన్ సిందూర్'పై భారత రక్షణశాఖ అధికారులు నిర్వహించిన మీడియా సమావేశంలో పాకిస్థాన్‌లోని ఓ ప్రాంతం పేరు అందరినీ ఆకర్షించింది. అదే, కిరానా హిల్స్. పంజాబ్ ప్రావిన్స్‌లోని సర్గోదా జిల్లాలో ఉన్న ఈ ప్రాంతం పాక్ రక్షణశాఖకు ఎంతో కీలకం. ఆ దేశం ఇక్కడ తన అణు స్థావరాన్ని నిర్వహిస్తోందనే వాదనలు ఉన్నాయి. ఈ వ్యూహాత్మక ప్రాంతం సర్గోదా ఎయిర్ బేస్‌కు 20 కి.మీ., కుషాబ్ అణుకేంద్రానికి 70 కి.మీ. దూరంలో ఉంది. స్థానికంగా ఓ కుగ్రామం పేరు మీదుగా ఈ కొండలకు కిరానా హిల్స్ అనే పేరు వచ్చింది..

**వాయుసేన నిర్వహణలో...**

పాకిస్థాన్ రక్షణశాఖ తమ వాయు సేన స్థావరం కోసం 1970లో కిరాణా హిల్స్‌ను తన నియంత్రణలోకి తెచ్చుకుంది. ఇక్కడే 4091 స్క్వాడ్రన్‌తోపాటు ఒక రాడార్ స్టేషన్‌ను ఏర్పాటు. చేసింది. ఈ క్రమంలోనే 1978-79లో పాకిస్థాన్ ఆర్మీ కోర్ ఆఫ్ ఇంజినీర్స్, టెస్ట్ సైట్ కోసం ఈ ప్రాంతాన్ని ఎంచుకుంది. అనంతర కాలంలో ఇక్కడ అణు కార్యక్రమాలకు సంబంధించి పరిశోధనలు, పరీక్షలు నిర్వహించినట్టు సమాచారం. దీని కోసం అనేక సొరంగాలు తవ్వారు. దాదాపు 46 చిన్నపాటి సొరంగాలు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా భారీ పేలుళ్లను తట్టుకునేలా రక్షణశాఖకు చెందిన పాకిస్థాన్ స్పెషల్ డెవలప్మెంట్ వర్క్స్ (ఎసీడబ్ల్యూ).. ప్రత్యేక సొరంగాలూ నిర్మించింది.

**అమెరికా కళ్లుగప్పి..!**

అమెరికా అంతరిక్ష నిఘా నుంచి తప్పించుకునేందుకు రాత్రిపూట తవ్వకాల పనులు చేపట్టింది. ఇక్కడి వన్యప్రాణులను వేరేచోటికి తరలించింది. స్థానికంగా బహుళ-అంచెల రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసింది. గతంలో కిరానా హిల్స్ సొరంగాల్లోని ఒకదాంట్లో చైనా తయారీ ఎం-11 క్షిపణులను పాక్ నిల్వచేయగా.. అమెరికా నిఘావర్గాలు ఈ విషయం పసిగట్టాయి. దీంతో వాటిని గుర్తు తెలియని ప్రాంతానికి తరలించింది. అయితే.. క్లింటన్ హయాంలో ఈ ప్రాంతంపై అమెరికా తన దృష్టిని నిరంతరం కొనసాగించడంతో అణు కార్యక్రమాలను ఖైబర్ పుంఖ్వాలోని గుర్తుతెలియని ప్రాంతానికి తరలించినట్టు సమాచారం. అయినప్పటికీ.. ఇక్కడ అణ్వాయుధాలను నిల్వ ఉంచిందనే కథనాలు ఉన్నాయి.

# ప్రత్యక్ష చర్చలకు మా మద్దతు


### భారత్ -పాక్ ఘర్షణలపై అమెరికా



భారత్, పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమని ప్రకటించిన అమెరికా తాజాగా ఇరుదేశాల మధ్య ప్రత్యక్ష చర్చలకు తాము మద్దతిస్తామని ప్రకటించింది. అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో భారత్-పాక్ అంశంపై యూకే విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ లామీతో మాట్లాడారు. కాల్పుల విరమణ కొనసాగించడం, రెండు దేశాల మధ్య కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచడం ఎంతో ముఖ్యమని ఈ భేటీలో ఇరువురు నేతలు అభిప్రాయపడినట్టు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. కాల్పుల విరమణ అనంతరం ఇరుదేశాలు ప్రత్యక్షంగా చర్చలు జరపడానికి అమెరికా సాయం చేస్తుందని మార్కో రూబియే ఈసందర్భంగా పునరుద్ఘాటించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా విదేశాంగశాఖ స్వాగతించింది. భారత్, పాక్ సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్రమోదీ, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్, పాక్ ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు కోరుకుంటున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇటీవల భారత విదేశాంగ మంత్రి జైశంకర్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో ఫోన్లో మాట్లాడిన విషయం తెలిసిందే. అవసరమైతే భారత్, పాకిస్థాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తానని ఆయన ప్రతిపాదించారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని మార్కో రూబియో స్పష్టం చేశారు.

# టిబెట్‌లో భూకంపం

### రిక్టర్ స్కేల్‌పై 5.7గా నమోదు



టిబెట్‌లో భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.7గా నమోదైంది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్టు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది.

# ఆపితే.. ఆగుతాం

### తోకజాడిస్తే తాటతీస్తాం - పాక్ వైఖరిపై జెడి వాన్స్ వద్ద మోదీ స్పష్టం



భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. వీటికి ముగింపు పలికేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామంటూ అమెరికా ముందుకొస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల సంప్రదింపులు జరిపారనే వార్తలు వచ్చాయి. ఆ క్రమంలో పాకిస్థాన్ ఒకవేళ దాడి చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్సుకు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్టు అమెరికా మీడియా కథనం వెల్లడించింది. ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చితే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీస్తుందని ప్రధాని మోదీతో జేడీ వాన్స్ పేర్కొన్నట్లు తెలిసింది. దీనికి మోదీ బదులిస్తూ.. పాకిస్థాన్ ఎటువంటి దాడులు చేయకుంటే తాము కూడా సంయమనం పాటిస్తామని చెప్పినట్లు సమాచారం. "ఒకవేళ పాకిస్థాన్ ఏదైనా చేస్తే.. ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుంది" అని జేడీ వాన్సుకు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్టు అమెరికా మీడియా కథనం వెల్లడించింది. అయితే, అదే రోజు రాత్రి భారత్‌లోని 26 ప్రదేశాలపై పాకిస్థాన్ దాడులు చేయగా.. వాటన్నింటినీ భారత బలగాలు సమర్థంగా తిప్పికొట్టాయి. అనంతరం పాక్ వైమానిక కేంద్రాలపైనా భారత్ విరుచుకుపడింది. దీంతో కాల్పుల విరమణకు సిద్ధమంటూ పాక్ సైన్యం కోరడంతో తాత్కాలిక విరమణకు భారత్ అంగీకరించింది.

తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనే పాక్ మళ్లీ దాడులకు తెగబడటం.. అనంతర పరిణామాలపై త్రివిధ దళాలతో ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు.. ఇలా ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ స్థాయిలో మే12న చర్చలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వంనుంచి కీలక స్పందన వచ్చింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం వినా మరో విషయంపై మాట్లాడేది లేదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాదుల అప్పగింతపై పాక్ మాట్లాడితే తాము మాట్లాడుతామని తెలిపాయి. అయితే, ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదని, అటువంటి అవసరమూ లేదని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది.

# ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధం

### రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన - తామూ సిద్ధమేనన్న జెలెన్ స్కీ



ఉక్రెయిన్‌తో మూడేళ్లకుపైగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకడానికి కీవ్‌తో ప్రత్యక్ష చర్చలకు తాము సిద్ధంగా ఉన్నట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఈ చర్చలు ఇరుదేశాల్లో శాశ్వత శాంతిని నెలకొల్పేలా ఉండాలన్నారు. ఈమేరకు గురువారం ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల చర్చలకు ఆయన ప్రతిపాదించారు. ఎటువంటి ముందస్తు షరతులు లేకుండా కీవ్ ప్రత్యక్ష చర్చలను తిరిగి ప్రారంభించాలని తాము కోరుతున్నట్టు పుతిన్ ఆదివారం ప్రకటించారు. ఈ విషయంపై తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో మాట్లాడతానని అన్నారు. ఈ చర్చల ద్వారా పూర్తిస్థాయి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే తాము మానవతా దృక్పథంతో ఉక్రెయిన్‌కు చెందిన ఇంధన వనరులపై దాడులను ఆపేశామని చెప్పారు..

'మొదటి అడుగు కాల్పుల విరమణే

మరోవైపు రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యాతో సోమవారంనుంచి పూర్తిస్థాయి, పాక్షిక కాల్పుల విరమణపై అశాభావం వ్యక్తం చేశారు. పుతిన్‌తో చర్చల కోసం తుర్కియేలో సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రత్యక్ష చర్చల కోసం రష్యా చేసిన తాజా ప్రతిపాదనకు అంగీకరించాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించిన నేపథ్యంలో జెలెన్ స్కీ నుంచి తాజా ప్రకటన వెలువడింది.

# టెస్ట్ క్రికెట్‌కు విరాట్ వీడ్కోలు..

## 14 ఏళ్లలో కింగ్ కోహ్లీ సంచలనం.. దిగ్గజాల రికార్డులు బ్రేక్!





భారత టెస్ట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక ముందు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ భారత్ తరపున రెడ్ బాల్ క్రికెట్‌లో ఆడడు. ఈ విషయాన్ని విరాట్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడం ద్వారా ప్రకటించాడు. ఇటీవల విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడని వార్తలు వచ్చాయి. తన నిర్ణయంపై మరోసారి ఆలోచించమని బీసీసీఐ కోరింది కానీ విరాట్ అంగీకరించలేదు. 36 ఏళ్ల అనుభవజ్ఞుడైన బ్యాటర్ విరాట్ కోహ్లీ 2011లో భారత్ తరపున టెస్ట్ అరంగేట్రం చేశాడు. ఇక నుంచి విరాట్ కోహ్లీ భారత జట్టు తరపున వన్డే క్రికెట్‌లో మాత్రమే మైదానంలో కనిపిస్తాడు.

### విరాట్ కోహ్లీ టెస్ట్ కెరీర్

విరాట్ కోహ్లీ 2008లో భారత్ తరపున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ తన తొలి టెస్ట్ ఆడడానికి 3 సంవత్సరాలు వేసి ఉండాల్సి వచ్చింది. 2011 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళ్లింది. విరాట్ కోహ్లీ జమైకాలో కింగ్‌స్టన్‌లోని సబీనా పార్క్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ మొదటి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 15 పరుగులు చేశాడు. అదే సంవత్సరం వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌పై విరాట్ కోహ్లీ తొలి అర్ధ సెంచరీ చేశాడు.

2012 ప్రారంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో మొదటి రెండు టెస్టుల్లో విఫలమైన తర్వాత.. విరాట్ మూడో మ్యాచ్‌లో 75 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన చివరి టెస్టులో భారత్ ఓడిపోయింది కానీ విరాట్ 116 పరుగుల ఇన్నింగ్స్‌తో మెరిశాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. విరాట్ కోహ్లీ భారత్ తరపున 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో కోహ్లీ 46.85 సగటుతో 30 సెంచరీలతో 9230 పరుగులు చేశాడు.

### భారత్ తరపున అత్యధిక డబుల్ సెంచరీలు

విరాట్ కోహ్లీ టెస్టుల్లో ఏడు డబుల్ సెంచరీలతో టెస్ట్ ఫార్మాట్‌లో తనను తాను ఒక లెజెండ్‌గా నిరూపించుకున్నాడు. అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ సునీల్ గవాస్కర్(4), సచిన్ టెండూల్కర్(6), వీరేంద్ర సెహ్వాగ్(6), రాహుల్ ద్రవిడ్(5) కంటే చాలా ముందున్నాడు. భారత్ తరపున అత్యధిక టెస్టులు గెలిచిన కెప్టెన్‌గా కూడా విరాట్ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా 40 టెస్టుల్లో విజయం సాధించింది. రెండు స్థానంలో ఉన్న ఎంఎస్ ధోని పేరు మీద 27 విజయాలు ఉన్నాయి.

పరుగులు, సెంచరీలలో ముగ్గురు మాత్రమే ముందున్నారు..

భారత్ తరపున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ మాత్రమే కోహ్లీ కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఈ ముగ్గురూ 10 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు. సెంచరీల పరంగా విరాట్ కోహ్లీ నాల్గవ స్థానంలో ఉన్నాడు. సెంచరీలలో కూడా సచిన్, ద్రవిడ్, గవాస్కర్ పేర్లు కోహ్లీ కంటే ముందున్నారు. తన కెరీర్‌లో చివరి టెస్టును ఆస్ట్రేలియాతో సిడ్నీలో ఆడాడు.

### కోహ్లీని ఎంతో మిస్సవుతాను: గంభీర్

కోహ్లీ రిటైర్మెంట్‌పై గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. అతని ఆటను కొనియాడుతూ ట్వీట్ చేశాడు. మైదానంలో కోహ్లీని ఎంతో మిస్సవుతానని పేర్కొన్నాడు. 'సింహం లాంటి ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తివి నీవు.. నిన్ను.. నీ చిరునవ్వును ఎంతో మిస్సవుతాను'అని గంభీర్ ట్వీట్ చేశాడు.

విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 టెస్టులు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సక్సెస్‌ఫుల్ టీమిండియా కెప్టెన్. అతని సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా 40 మ్యాచ్‌లు గెలిచింది. 2016-19 మధ్య కాలంలో కోహ్లీ పరుగుల మోత మోగించాడు. ఈ మూడేళ్లలో అతను 43 టెస్ట్‌ల్లో 66.79 సగటుతో 4,208 రన్స్ చేశాడు. ఆడిన 69 ఇన్నింగ్స్‌ల్లో 16 శతకాలతో పాటు 10 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. ఈ కాలంలోనే కోహ్లీ వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగాడు.

### కిరీటం చెక్కు చెదరదు
### - కోహ్లీ రిటైర్‌మెంట్‌పై ఐసీసీ

టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ నిర్ణయంపై బీసీసీఐ, ఐసీసీ స్పందించాయి. టెస్టుల్లో తన 14 సంవత్సరాల కెరీర్‌కు కోహ్లీ సోమవారం ముగింపు పలికాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐ.. ఎక్స్ ఖాతాలో స్పందించింది. థ్యాంక్యూ విరాట్ కోహ్లీ. టెస్ట్ క్రికెట్లో ఒక శకం ముగిసింది. కానీ వారసత్వం మాత్రం నిరంతరం కొనసాగనుందని కీర్తించింది.

విరాట్ టెస్టు జట్టు నుంచి వైదొలగినా... కిరీటం చెక్కుచెదరదు. కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి, సాటిలేని వారసత్వాన్ని మిగిల్చాడని ఐసీసీ స్పందించింది.

### నీ నిబద్ధతకు సాటి లేదు: జై షా

కింగ్ కోహ్లీ రిటైర్‌మెంట్‌పై ఐసీసీ అధ్యక్షుడు జై షా స్పందించారు. అద్భుతంగా టెస్ట్ కెరీర్‌ను సాగించిన విరాట్ కోహ్లీకి అభినందనలు. టీ20 క్రికెట్‌కు ఆదరణ పెరుగుతున్న సమయంలో స్వచ్ఛమైన టెస్ట్ ఫార్మాట్లో నువ్వు చక్కటి నిబద్ధత, క్రమశిక్షణ, ఫిటినెస్ చాటావు. నువ్వు టెస్ట్ మ్యాచ్‌లను దృఢ సంకల్పంతో ఆడావని జై షా అభినందనించారు.

### టెస్ట్ క్రికెట్‌కు గొప్ప రాయబారివి: సెహ్వాగ్

విరాట్ రిటైర్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్పందించి ఎక్స్‌లో పోస్ట్ పెట్టాడు. విరాట్‌కు అభినందనలు. నిన్ను చూసినప్పటి నుంచి నువ్వు ప్రత్యేకమైన వ్యక్తివని తెలుసు. టెస్ట్ క్రికెట్ ఆడిన తీరు, అందులో నీ ఉత్సాహం చూడటానికి చాలా ఆనందంగా ఉండేది. నువ్వు టెస్ట్ క్రికెట్ కు గొప్ప రాయబారివి, వన్డే క్రికెట్లో నీకు మంచి జరగాలని కోరుకుంటున్నానని సెహ్వాగ్ పేర్కొన్నాడు.

### అతడు నిజమైన టార్చ్ బేరర్

కోహ్లీ తనకు ఆదర్శమని యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి అన్నాడు. టెస్ట్ క్రికెట్లో అతడి ఆధిపత్యం చూస్తూ పెరిగాను. విరాట్ చేతుల మీదుగా నేను నా టెస్ట్ క్యాప్ అందుకోబోతున్నా అని తెలిసినప్పుడు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యాను. క్యాప్ నంబర్ 315, నితీష్ రెడ్డి.. కోహ్లీ పలికిన ఈ మాటలు నా హృదయంలో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తాయి. టెస్ట్ క్రికెట్లో కోహ్లీ నిజమైన టార్చ్ బేరర్. నీతో మైదానంలో కలిసి పంచుకున్న క్షణాలను నేను ఎల్లప్పుడూ విలువైనవిగా భావిస్తానని నితీష్ పేర్కొన్నాడు.

### నువ్వు దాచుకున్న కన్నీళ్లు గుర్తుండిపోతాయి
### - కోహ్లీ రిటైర్‌మెంట్‌పై అనుష్క భావోద్వేగ పోస్ట్


టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించడాన్ని స్వాగతిస్తూ అతని సతీమణి అనుష్క శర్మ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్టు పెట్టింది.

అందరూ రికార్డులు, మైలురాళ్ల గురించే మాట్లాడవచ్చు..నాకు మాత్రం నువ్వు దాచుకున్న కన్నీళ్లు.. బయటకు తెలియకుండా నీతో నువ్వు చేసిన యుద్ధాలు గుర్తుండిపోతాయి. టెస్టు ఫార్మాట్‌పై నీవు చూపిన ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. ప్రతి టెస్టు సిరీస్ తర్వాత నువ్వు ఎంతో గొప్పగా తిరిగి వచ్చేవాడివి. నువ్వు ఎదిగిన విధానాన్ని పక్కన ఉండి. చూడటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నా. ఏదో ఒక రోజు టెస్టుల నుంచి రిటైర్ అవుతావని తెలుసు. కానీ, నువ్వు ఎల్లప్పుడూ నీ మనసు చెప్పిన ప్రకారమే నిర్ణయం తీసుకుంటావు. ఆటలో ప్రతిదీ సాధించావు. గుడ్ బై చెప్పడానికి అర్హుడివని భావిస్తున్నా.. అంటూ అనుష్క శర్మ భావోద్వేగానికి గురైంది.

# 17 నుంచి తిరిగి ఐపీఎల్

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల కారణంగా వాయిదా పడిన ఐపీఎల్ -2025లో మిగిలిన 17 మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయింది. మే 17 నుంచి మ్యాచ్‌లు తిరిగి ప్రారంభంకానున్నాయి. మొత్తం ఆరు వేదికల్లో (బెంగళూరు, జైపూర్, ఢిల్లీ, ముంబయి, లక్నో, అహ్మదాబాద్) మ్యాచ్‌లు జరుగుతాయి. భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన అనంతరం బీసీసీఐ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. మే 29 క్వాలిఫయర్- 1, 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్- 2, జూన్ 3న ఫైనల్ నిర్వహించనున్నారు. అయితే మ్యాచ్‌ల వేదికలు ఇంకా ఖరారు చేయలేదు.





## వాళ్లంతా.. క్యామియోలు కాదు!

సూపర్ స్టార్ రజినీకాంత్ లేటెస్ట్ మూవీ "కూలీ". యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రంలో రజినీకాంత్‌తో పాటుగా పాన్ ఇండియా లెవెల్లో బిగ్గెస్ట్ స్టార్స్ ఉన్నారు. తెలుగునుంచి కింగ్ నాగార్జున, కన్నడ నుంచి ఉపేంద్ర, ఇలా అన్ని భాషలు నుంచి ప్రముఖ నటులు కూలీ సినిమాలో కనిపించగా అసలు వీరిపై లోకేష్ ఒక ఇంట్రెస్టింగ్ క్లారిటీ ఇచ్చాడు. ఈ చిత్రం లో వీరు కేవలం క్యామియో పాత్రధారులు కాదని కన్ఫర్మ్ చేసాడు. ఉదాహరణకు విక్రమ్ సినిమాలోనే తీసుకుంటే సూర్యనుంచి ఫహద్ ఫాజిల్ వరకు ఎలా అయితే అంతా కథకు కనెక్ట్ అయ్యి ఉంటారో అదేవిధంగా కూలీలో కూడా అన్ని పాత్రలు కనెక్ట్ అయ్యి ఉంటాయని. వారిని ఎందుకు తీసుకున్నామో థియేటర్స్ లో ఆడియెన్స్ చూసినప్పుడు అర్థం అవుతుందని లోకేష్ చక్కని క్లారిటీ ఇచ్చాడు. డైరెక్టర్ ఇచ్చిన క్లారిటీ కూలీ ప్రాజెక్టుపై మరింత ఆసక్తి రేకెత్తించింది.




## అంగరంగ వైభవంగా..

# తారక్..వైవీఎస్‌ల కొత్త చిత్రం

నందమూరి తారక రామారావు గొప్ప విజయాలను అందుకోవాలని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆకాంక్షించారు. నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు.. తారక రామారావు హీరోగా వైవిఎస్ చౌదరి కొత్త సినిమాను తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. నేడు సినిమా పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు ఎక్స్ వేదికపై శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. "తారక రామారావు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతోన్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను" అని ఆల్ ది బెస్ట్ చెప్పారు. తారక రామారావుకు విషెస్ చెబుతూ నారా భువనేశ్వరి పోస్ట్ పెట్టారు. "చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన బాధను అధిగమించడం నుంచి ఈరోజు హీరోగా ఎంట్రీ ఇవ్వడం వరకూ తారక్ ప్రయాణం మాకెంతో గర్వకారణం. నా మనవడు నందమూరి తారక రామారావు సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెడుతోన్న సందర్భంగా అభినందనలు. నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తూ మరిన్ని విజయాలు అందుకోవాలి" అని తన పోస్టులో రాసుకొచ్చారు.

"జానకిరామ్ కుమారుడు.. ఎన్టీఆర్ మునిమనవడు తారక రామారావు సినిమా ప్రారంభోత్సవం చూసి గర్వంగా, భావోద్వేగంగా అనిపించింది. తారక్‌ను చూస్తుంటే ఎన్టీఆర్ మనవడిగా నాకు ఎంతో ఆనందంగా ఉంది. అతడు ఎన్నో విజయాలు సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నాను. తారక్ నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకుతీసుకెళ్లాలి" అని నారా లోకేశ్ పోస్ట్ పెట్టారు. తారక రామారావుకు నారా బ్రాహ్మణి శుభాకాంక్షలు చెప్పారు. "సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే నటుడిగా, జానకిరామ్ కుమారుడిగా నీ ప్రయాణం గొప్ప సంకల్పంతో ప్రారంభమవుతోంది. నటనలో ఉన్నత శిఖరాలు అందుకొని కుటుంబంతో పాటు.. తెలుగు సినిమా గర్వపడేలా చేయాలని కోరుకుంటున్నాను" అని ఆ పోస్టులో పేర్కొన్నారు.



ఎన్టీ రామారావు ముని మనుమడు తారక రామారావు కొత్త సినిమాకు క్లాప్ ఇస్తున్న నారా భువనేశ్వరి.

పూజా కార్యక్రమంలో హీరో తారక రామారావు మాట్లాడుతూ.. "మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకిరామ్ ఆశీస్సులు ఎప్పుడూ నాతో ఉంటాయని నేను నమ్ముతాను. ఈరోజు నా కుటుంబసభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటినుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలు. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను" అని అన్నారు. ఎన్టీఆర్ ఘాట్‌లో ఈ ప్రారంభోత్సవం జరగడం ఎంతో ఆనందంగా ఉందని వైవీఎస్ చౌదరి అన్నారు. "ఈ రోజును నేను నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. ఎన్టీఆర్ ఘాట్ నాకు పుణ్యక్షేత్రంతో సమానం. ఇక్కడ ఈ కార్యక్రమం జరగడం ఎంతో ఆనందంగా ఉంది. తెలుగు జాతి ఉన్నంతవరకూ ఆయన ఉంటారు. ఆయన కుటుంబంలో నాలుగోతరానికి చెందిన వ్యక్తి.. ఆయన పేరు పెట్టుకున్న మనవడు ఎన్టీఆర్ సినిమా ప్రారంభోత్సవం ఈ ప్రదేశంలో జరగడం నాకెంతో ఆనందంగా ఉంది. ఆయన పేరు పెట్టుకోవడం అంటే సామాన్యమైన విషయం కాదు. పేరు ఎవరైనా పెట్టుకుంటారు. కానీ ఆ రంగంలో రాణించగలగాలి. ఇక ఈ ప్రారంభోత్సవం సీనియర్ ఎన్టీఆర్ కుమార్తెల చేతులమీదగా జరగడం నాకు అనిర్వచనీయమైన అనుభూతి. ఎప్పటికీ మర్చిపోలేని ఓ ఘట్టం. ఈ సినిమాకు దర్శకత్వం వహించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తారకరామారావుకు కుటుంబసభ్యులందరి సపోర్ట్ ఉంది. గొప్ప స్థానాలకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. తారక రామారావు హీరోగా వైవిఎస్ చౌదరి రూపొందిస్తోన్న సినిమా 'న్యూ టాలెంట్ రోర్స్' పతాకంపై చౌదరి సతీమణి గీత నిర్మిస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్ కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో వేడుకలో పాల్గొన్నారు.




## సిగ్గుందా.. సైనికులపై ఫన్ చేస్తారా?



పవన్ మాజీ భార్య రేణూ దేశాయ్ భారత్- పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణంపై పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. భారత్- పాకిస్థాన్ మధ్య పరిస్థితులు దారుణంగా మారిన సమయంలో సోషల్ మీడియాలో భారత్, పాక్‌కు సంబంధించిన వార్ వీడియోలు, ఫొటోలతో కూడిన పోస్టులు ఎక్కువగా వైరల్ అయ్యాయి. ఐతే, కొందరు యుద్ధంపై ఫన్నీ వీడియోలు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇలాంటి పోస్ట్‌లపై తాజాగా నటి రేణు దేశాయ్ ఓ పోస్ట్ పెట్టారు. ఇంతకీ, రేణుదేశాయ్ ఏం పోస్ట్ పెట్టారంటే.. 'ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ పరిస్థితులు తీవ్రతరమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో కొంతమంది వ్యూస్ కోసం ఫన్నీ రీల్స్, వీడియోలు చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఈరోజు మనం భయంలేకుండా ఇళ్లల్లో నిద్రపోతున్నామంటే.. దానికి కారణం బార్డర్‌లో సైనికులు తమ ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తున్నారు కాబట్టే. దయచేసి వారి వారి కుటుంబ సభ్యుల బాధను అర్థం చేసుకోండి. మన ప్రార్థనలే వారికి అండ. ఇలాంటి సున్నితమైన సమయంలో మనం ఐక్యంగా ఉండాలి. సబ్‌స్క్రైబర్లను పెంచుకోవాలనో, ఎక్కువగా వ్యూస్ రావాలనో వార్‌పై ఫన్నీ రీల్స్, వీడియోలు చేయడం కరెక్ట్ కాదు' అని రేణు దేశాయ్ తన పోస్టులో తెలిపారు.

## 1న స్వయంభూ టీజర్

'కార్తికేయ 2' చిత్రంతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు కథానాయకుడు నిఖిల్. ఇప్పుడాయన నుంచి రానున్న మరో పాన్ ఇండియా చిత్రం 'స్వయంభూ'. భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న సినిమాని బి మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంయుక్తా మేనన్, నభా నటేశ్ కథానాయికలు. ఈ సినిమా ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుందని తెలిసింది. జూన్ 1న నిఖిల్ పుట్టిన రోజు సందర్భంగా టీజర్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. జులై లేదా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది చారిత్రక అంశాలతో ముడిపడి ఉన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రమిది. నిఖిల్ ఇందులో శక్తిమంతమైన యోధుడి పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా కనువిందు చేయనున్నారు. సంయుక్త యాక్షన్, నబా పాత్రలకు యాక్షన్ ప్రాధాన్యమున్నట్లు తెలుస్తోంది. ఇది రెండు భాగాలుగా తెరపైకి వచ్చే అవకాశముంది. దీనికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



## మరో బాలీవుడ్ ప్రాజెక్టులో..

తెరపై సహజమైన నటనతో.. అదిరిపోయే స్టెప్పులతో కుర్రకారుని ఉర్రూతలూగించే కథానాయిక శ్రీలీల.. బాలీవుడ్‌లో కార్తిక్ ఆర్యన్‌తో కలిసి స్రినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడామె మరో హిందీ ప్రాజెక్టుకు ఓకే చెప్పినట్లు సమాచారం. విక్రాంత్ మాస్సే, లక్ష్య ప్రధాన పాత్రల్లో 'దోస్తానా 2' రూపొందుతున్నట్టు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. కరణ్ జోహార్ నిర్మాత. ఇప్పుడీ చిత్రంలో కథానాయికగా శ్రీలీలను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దీని గురించి ఆమెతో చర్చలు చేస్తున్నారని.. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం శ్రీలీల జాబితాలో 'మాస్ జాతర', 'పరాశక్తి' తదితర చిత్రాలున్నాయి.